

శ్రద్ధాంజలి

మదినిండా మంచితనం ...మనిషంతా నిండుదనం ..పదిమందికి ఆదర్శంగా నిలిచే మీ జీవితం మాకు స్పూర్తిదాయకం... మీ ఆకస్మిక మృతి మాకు తీరనిలోటు...దివికేగిన మీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ...

ఇట్లు

భార్య : కొల్లు రమ్య సుధ

కుమారులు - కూతురు : కొల్లు నాగార్జున, అఖిల్ బాబు,ఆకాంక్ష

అన్నయ్యలు : వదినలు , అక్కలు -బావలు

మేనళ్ళులు,మేనకోడళ్ళు ,మనవళ్ళు ,మనవరాళ్ళు

మరియు బంధుమిత్రులు

కీ॥శే॥ కొల్లు సుదర్శన్‌రావు గారు

ప్రిన్సిపాల్ ,శాంతినికేతన్ హైస్కూల్ ,ఇల్లందు

జననం : ది. 02-04-1962 మరణం : 16-07-2024

పెద్దకర్మ : ది. 27-07-2024 శనివారం

రోడ్ నెం : 5 రైల్వే కాలని ,పాండురంగాపురం , బల్లెపల్లి మసీద్ రోడ్,ఖమ్మం మా స్వగృహము నందు జరుగును కావున తెలియపరచనైనది.

గమనిక : కార్డు అందనివారు ఈ ప్రకటనను కార్డుగా భావించగలరు



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శుక్రవారం 26, జులై 2024







- మురికి నీటితో నిండిన వాటర్ ట్యాంక్ పరిసరాలు...
- నీరు కలుషితం అవుతుందని భయాందోళనలో ప్రజలు...?
- పంచాయతీల్లో పడకేసిన పాలన...
- జాడలేని స్పెషల్ ఆఫీసర్లు...

# కలెక్టర్ గారు

## ఈ నీరు సురక్షితమేనా...?

**పినపాక,సూర్య(మేజర్ న్యూస్)-** పల్లెల్లో ప్రతి ఇంటికి నల్లా నీరు అందించే మిషన్ భగీరథ కార్యక్రమం కొన్ని గ్రామాలలో కార్యదర్శుల నిర్లక్ష్యంతో అబాసుపాలవుతోందని ప్రజలు అంటున్నారు.గత పాలకులు మిషన్ భగీరథ వాటర్లోనే స్వచ్ఛదనం ఎక్కువ,అన్ని రకాల మినరల్స్ ఇందులో ఉంటాయని, ప్రతిఒక్కరూ ఈ నీటినే తాగాలని ప్రజాప్రతినిధులు, అధికారులు పలు సమీక్ష సమావేశాల్లో ఉపన్యాసాలతో పబ్బం గడుపుకున్నారు. కానీ క్షేత్రస్థాయిలో కొన్నిచోట్ల మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ పరిసర ప్రాంతాలు మురికి నీటితో నిండి ఉన్నాయి. ప్రస్తుతం గ్రామపంచాయతీలో ఆధ్వర్యంలో మంచినీటి సరఫరా బాధ్యత,నిర్వహణ మొత్తం ఉంది. జిల్లా కలెక్టర్ ప్రతి సమావేశంలో పరిసరాల పరిశుభ్రత కి ప్రాధాన్యం ఇవ్వాలని,సురక్షిత మంచినీరు ప్రతి ఒక్కరికి అందాలని అధికారులకు ఎన్నో సూచనలు చేశారు.

2లో...



# ఇంటింటా ఇన్నోవేటర్‌కు ఆవిష్కర్తల నుండి దరఖాస్తులు ఆహ్వానం

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

2లో...

కలెక్టరేట్‌లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో

# ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు



**ఖమ్మం, సూర్య బ్యూరో జూలై 25:** జిల్లాలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, అధికారుల ఆరోగ్య పరిరక్షణ దిశగా హెల్త్ ప్రొఫైల్ రూపకల్పనకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంకల్పించి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ రూపొందించడం జరిగింది.

2లో...

మైనర్, ర్యాష్ డ్రైవింగ్‌పై ప్రత్యేక దృష్టి...



విజిబుల్ పోలీసింగ్ తో చట్టవ్యతిరేక కార్యకాలపాలకు అడ్డుకట్ట...

పోలీస్ కమిషనర్ సునీల్ దత్

# కమిషనరేట్ వ్యాప్తంగా డ్రంకన్ అండ్ డ్రైవ్ తనిఖీలు..

2లో...

**ఖమ్మం, సూర్య బ్యూరో :** రోడ్డు ప్రమాదాల నియంత్రణకు క్షేత్రస్థాయిలో దృష్టి పెట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ఇటీవల కాలంలో రాత్రివేళలో గణనీయంగా పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల దృష్టిలో పెట్టుకొని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు పర్యవేక్షణలో బుధవారం రాత్రి పోలీసులు ముమ్మరంగా డ్రంకన్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు.

# ఏసీబీ వలలో పాల్వంచ టౌన్ ఎస్సై రాము



2లో...

## కలెక్టర్ గారు ఈ నీరు సురక్షితమేనా...?






మొదటి పేజీ తరువాయి

అయినా కలెక్టర్ ఆదేశాలు క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదనేది కొన్ని గ్రామపంచాయతీలలో అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలు, మంచినీరు కలుషితం అవుతున్న తీరు కనబడుతోంది.ఇందుకు నిదర్శనమే పినపాక మండలం, జానంపేట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న కొత్తగుంపు గ్రామంలో గత ప్రభుత్వం ఎన్నో లక్షల ఖర్చు పెట్టి ప్రజలకు తాగునీరు అందించాలనే లక్ష్యంతో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టి మంచినీళ్లు అందించాలని లక్ష్యంతో ముందుకు సాగింది.కానీ పాలకుల నిర్లక్ష్యంతో పైప్ లైన్లు లో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు గేటు వాల్ కుండీలో వర్షపు నీరు చేరి బురదమయంగా మారాయి.చెత్తాచెదారం పిచ్చి మొక్కలు మొలుస్తున్నాయి. పరిసర ప్రాంతాల్లో ఉన్న మురికి నీటిపై దోమలు వృద్ధి చెందుతూన్నాయి. కలుస్తాం అవుతున్న ఇటువంటి నీళ్లు తాగటం వల్ల రోగాలు వ్యాప్తి చెందుతాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ కుండీలో దోమలు విపరీతంగా వృద్ధి చెంది మనుషులను కొట్టడంతో డెంగ్యూ మలేరియా జ్వరాలు వస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు.గ్రామ పంచాయతీ అధికారి వీటిని పట్టించుకున్న సందర్భాలు లేవని ప్రజలు అంటున్నారు.

**కొత్తగుంపు గ్రామానికి గ్రామానికి ఈ మిషన్ భగీరథ నీరే దిక్కు.**

స్థానికంగా మంచినీరు అందే గత్యంతర లేక అదే వాటర్ ట్యాంక్ నుండి సరఫరా అయిన నీటినే తాగుతూ సీజనల్ వ్యాధులు ప్రబలుతాఏమోనని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ పరిసర ప్రాంతాల్లో నిలువ ఉన్న మురికి నీరు గ్రామపం చాయతీ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శంగా నిలుస్తుంది. ఉన్నతాధి కారుల పర్యవేక్షణ కొరవడి ఇలా నిర్లక్ష్యంగా ఉంటున్నారని ప్రజలు అంటున్నారు. మిషన్ భగీరథ ట్యాంకుల వద్ద బురద నీరు చేరడంతో కలుషిత జలాలు సరఫరా అయి ప్రజలు ఆసుపత్రి పాలైన సందర్భాలు జిల్లాలో ఉన్నాయి. గేట్ వాల్ కుండీలు సైతం 2 అడుగుల లోతు నీటిలో మునిగిపోయాయి.గత కొన్ని రోజులుగా వాటర్ ట్యాంక్ శుభ్రం చేసిన ఆనవాళ్లు కనబడడం లేదని గ్రామస్తులు అంటున్నారు.. గతంలో కొన్నిసార్లు మిషన్ భగీరథ ఓవర్ హెడ్ శుభ్రపరచి ట్యాంక్‌లలో ఎక్కువగా బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో ఆ నీటిని తాగలేక పోయిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు.

**నెలకు మూడుసార్లు వాటర్ ట్యాంకులను శుభ్రం చేయాలి**

గ్రామపంచాయతీలలో ప్రతినెల 1,11,21 వ తేదీలలో వాటర్ ట్యాంకులను శుభ్రం చేయాలి. కానీ క్షేత్రస్థాయిలో ఇది ఎక్కడ అమలు అవుతున్న దాఖలాలు కనబడడం లేదు.పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి పర్యవేక్షణ లోపంతోనే వాటర్ ట్యాంకుల వద్ద పరిస్థితి ఇంత అధ్వానంగా ఉందని ప్రజలు అంటున్నారు. మురికి నీరు పైపులలోకి పోయి నీరు కలుషితమై అవకాశం ఎక్కువగా ఉన్న ఇంతవరకు ఏ ఒక్క అధికారి కూడా స్పందించడం లేదని ప్రజలు వాపోతున్నారు. గ్రామంలోకి వాటర్ ట్యాంక్ నుండి నీటిని వదిలేటప్పుడు మంచినీటితో పాటు గేట్ వాల్ పైపులోకి వెళ్లిన కలుషిత జాలాలతో ప్రజలు వ్యాధుల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

## ఇంటింటా ఇన్నోవేటర్‌కు ఆవిష్కకర్తల నుండి దరఖాస్తులు ఆహ్వానం

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)– ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో భాగంగా వాక్ ఫర్ ఇన్నోవేషన్ ఆవిష్కకర్తల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఆగస్టు 3వ తేదీ వరకు ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో పాల్గొనేవారు తమ వివరాలు పంపాలని ఆయన తెలిపారు. ఇంటింటా ఇన్నోవేటర్ కు గ్రామీణ, పట్టణ ప్రాంతాల ఔత్సాహికులు ఆవిష్కరణలలో తమ ప్రతిభను చాటుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమం చక్కని వేదికగా నిలుస్తుందని ఆయన అన్నారు.ప్రజల్లో సృజనాత్మకతను ప్రోత్సహించడానికి జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆవిష్కరణల ప్రదర్శనను నిర్వహించినున్నట్లు చెప్పారు. ఈ ప్రదర్శన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉంటుందని తెలిపారు.ఈ ప్రదర్శనలో పాల్గొనడానికి అన్ని రంగాల, వర్గాల ప్రజల నుండి ఆవిష్కరణలను కోరడం జరుగుతుందని చెప్పారు.గ్రామీణ, విద్యార్థుల, వ్యవసాయ, సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమ ఆవిష్కరణలు మొదలగు వాటి ఆవిష్కరణలు పంపాలని కలెక్టర్ తెలిపారు.ఆవిష్కర్తలు తమ ఆవిష్కరణకు సంబంధించి 6 వాక్యాలు, 2 నిమిషాల వీడియోను, ఆవిష్కరణ యొక్క 4 ఫోటోలు, ఆవిష్కర్త పేరు, ఫోన్ నెంబర్, వయసు, ప్రస్తుత వృత్తి, గ్రామం, జిల్లా పేరు తదితర వివరాలను తెలియచేస్తూ 9100678543 సెల్ నంబర్ కు వాట్సాప్ చేయాలని చెప్పారు. ఇన్నోవేటర్స్ నుండి దరఖాస్తులను స్వీకరించడానికి చివరి తేదీ ఆగస్ట్ 3 అని, వచ్చిన దరఖాస్తుల నుండి ఎంపిక చేసిన ఆవిష్కరణలు ఆగస్టు 15న ప్రదర్శనకు ఎంపిక చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## కమిషనరేట్ వ్యాప్తంగా డ్రంకన్ అండ్ డ్రైవ్ తనిఖీలు




కమిషనరేట్ వ్యాప్తంగా ఎక్కడికక్కడ పోలీసులు మోహరించి లారీ డ్రైవర్లు, బస్,కారు డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. ఈ తనిఖీలలో మందుబాబులు కార్లు, ద్విచక్ర వాహనం నడుపుతూ పట్టుబడ్డ 55 మంది పై కేసులు నమోదు చేశారు. రోడ్డు ప్రమాదాలకు ముఖ్యకారణం మద్యం తాగి వాహనాలు నడపడం కాగా.. మరొకటి మైనర్ల డ్రైవింగ్,ర్యాష్ డ్రైవింగ్ అని అన్నారు. కొద్దిరోజులుగా విద్యార్థులు, మైనర్లు బైకులు, కార్లు నడుపుతూ వరుసగా ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన పోలీసులు ప్రతిరోజు వాహనాల తనిఖీలో చేస్తూ..ర్యాష్, మైనర్ డ్రైవర్లను పట్టుకున్నట్లు తెలిపారు. గతంలో మైనర్ డ్రైవింగ్ చేస్తు పోలీసు వారికి పట్టుబడితే జరిమానా వేసి , తల్లిదండ్రులు కి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించడం జరిగిందని తెలిపారు. ఇక నుంచి డ్రైవింగ్ చేస్తున్న మైనర్ల వాహనాలు సీజ్ చేసి, వారితో పాటు వారి తల్లిదండ్రులను న్యాయస్థానంలో హాజరు పరచడం జరుగుతుందని తద్వారా న్యాయస్థానం శిక్ష / జరిమానా విధించే అవకాశం వుంటుందని అన్నారు. కాబట్టే ఇకనైనా రోడ్డు నిబంధనలు తెలియని మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని తల్లిదండ్రులను, వాహనాల యజమానులను సూచించారు. ఏదైనా జరగరాని సంఘటన జరిగితే ఆ కుటుంబం జీవితాంతం బాధపడాల్సి వస్తుందని, పిల్లలను రోడ్డు ప్రమాదం ద్వారా దూరం చేసుకోవడం తల్లిదండ్రులకు తీరని లోటన్నారు. మైనర్ డ్రైవింగ్, రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు గురించి అన్ని పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్ లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. తద్వార విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకాలపాలను అడ్డుకట్ట వేసేందుకు విజబుల్ పోలీసింగ్ మరింత పకడ్బందిగా అమలు చేయాలని ఈ సందర్భంగా పోలీస్ అధికారులకు ఆదేశించారు.

## కలెక్టరేట్‌లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి




ఇట్టి ప్రత్యేక వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించడంతో పాటు, వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అధికారులు, ఉద్యోగుల హెల్త్ ప్రొఫైల్ రూపకల్పనపై వైద్యాధికారులు కలెక్టర్ సూచనలు చేశారు. ప్రత్యేక వైద్య శిబిరంలో అవసరమైన మేర రిజిస్ట్రేషన్ కేంద్రాలు, శాంపిల్ కలెక్షన్ కేంద్రాలు, ఉద్యోగులు కన్సల్టేషన్ చేసేందుకు వీలుగా వైద్యులను అందుబాటులో ఉంచారు. శిబిరానికి వచ్చిన ప్రతి ఉద్యోగిని వైద్యులు పరీక్షించి, వారి మెడికల్ హిస్టరీ తెలుసుకొని అవసరమైన పరీక్షలు చేశారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో అధికారులు, ఉద్యోగులకు సిబిపి (కంప్లీట్ బ్లడ్ పిక్చర్) పరీక్ష నిర్వహించి హిమోగ్లోబిన్ రక్త కణాల సంఖ్య, తెల్ల రక్త కణాల వివరాలను, ఆర్.బి.ఎస్. (రాండమ్ బ్లడ్ షుగర్) ద్వారా మధు మేహం స్థాయి, ఎల్.ఎఫ్.టి. ద్వారా కాలేయ పనితీరు, ఆర్.ఎఫ్.టి. పరీక్ష ద్వారా కిడ్నీల పనితీరు, థైరాయిడ్ ప్రొఫైల్ లిపిడ్ ప్రొఫైల్ పరీక్షలు, ఈసీజీ, కాల్షియం, బి12, డి3 మొదలగు పరీక్షలను నిర్వహించడం జరిగింది. పరీక్షల ద్వారా వచ్చిన ఫలితాలు వారి వారి మొబైల్ లకు వాట్సాప్ ద్వారా పంపడం, ఫలితాల ప్రకారం పాటించాల్సిన డైట్ వివరాలు, చేయాల్సిన మెడిటేషన్, తీసుకోవాల్సిన మందులపై వైద్య నిపుణులతో అవసరమైన సహకారం, సలహాలను అందజేయడం జరుగుతుంది. గురువారం నాటి ప్రత్యేక వైద్య శిబిరానికి 287 మంది పురుష, 140 మంది మహిళా ఉద్యోగులు హాజరై పరీక్షలు చేయించుకున్నారు. ఇందులో 102 మందికి మధుమేహం, బీపీ పరీక్షలు, 85 మందికి ఈసీజి పరీక్షలు నిర్వహించారు. 346 మందికి వివిధ పరీక్షల నిమిత్తం రక్త నమూనాలు సేకరించారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులు మాట్లాడుతూ, తాము ఆరోగ్యవంతంగా ఉండేలా, ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. వైద్య పరీక్షల వలన వైద్య అధికారుల సూచనలతో భవిష్యత్తులో ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా అన్ని జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉంటూ, తమ విధులను సమర్థవంతంగా నిర్వహించగలుగుతామని అన్నారు. ఉద్యోగుల ఆరోగ్య నిమిత్తం ప్రత్యేక శ్రద్ధతో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గతంలో సైతం పరీక్షలు నిర్వహించామని ప్రస్తుతం మరో సారి జిల్లా ఆసుపత్రిలో పని చేసే ఫిజిషియన్ తో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరానికి కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్యలు, అధికారులు, ఉద్యోగులందరూ వినియోగించుకున్నార ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. మాలతి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్ గౌడ్ లు తెలిపారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, జిల్లా ఆసుపత్రి ఫిజిషియన్లు, గైనకాలజిస్టులు, వివిధ విభాగాల స్పెషలిస్టులు, వైద్యాధికారులు, మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో పాల్వంచ టౌన్ ఎస్సై రాము

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** పాల్వంచ పట్టణానికి చెందిన ఎస్సై బాణాల రామును ఏసీబీ అధికారులు లంచం తీసుకుంటుండగా గురువారం పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. పాల్వంచ పట్టణానికి చెందిన శ్రావణి అనే మహిళ తన కేసు విషయమై ఎస్ఐ రాము ను సంప్రదించగా తనకు రూ 20వేలు లంచం ఇస్తేనే కేసును పరిష్కరిస్తానని అనటంతో శ్రావణి కేసును వాదిస్తున్న లాయర్ లక్ష్మారెడ్డి ఏసీబీకి తెలిపారు. దీంతో ఏసీబీ అధికారులు ,సిబ్బంది ఎస్సై బాణాల రామును ఇంటి వద్ద లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏసీబీ ఉమ్మడి ఖమ్మం జిల్లా ల డి.ఎస్.పి వై రమేష్ మాట్లాడుతూ బాధితులు ఎవరు లంచం ఇచ్చి పని చేయించుకునే పద్ధతి కి స్వస్తి పలకాలన్నారు. ఎవరైనా పోలీస్ అధికారులు గానీ సిబ్బంది గానీ లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ ని సంప్రదించాలని, తాము ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలిపారు.కాగా ఏసీబీ అధికారులు ఒక ఎస్ఐ స్థాయి అధికారిని పట్టుకోవడం పాల్వంచ పట్టణంలో చర్చనీయాంశమైంది.


**SWARNA BHARATHI**
**INSTITUTE OF SCIENCE & TECHNOLOGY**
*(An Autonomous Institution & Accredited by NAAC with A+)*
Approved by AICTE, Non-Minority & Affiliated to JNTUH
Pakabanda Street, Khammam-507 002
**SBIT**

**TGECET SPOT ADMISSIONS – 2024**

Applications are invited from the eligible candidates for admission into II year B.Tech. (Lateral Entry) for the leftover seats after TGECET-2024 Counselling for the Academic Year **2024-25**.

| Courses | CSE | CSE (AI & ML) | CSE (DS) | ECE | EEE |
|---|---|---|---|---|---|

The details of the seat availability, eligibility criteria and other norms are available on the college website: **www.sbit.ac.in/spot admissions**. Candidates may attend for the Spot Admission with all original certificates at **11:00 AM on 30-07-2024** at Main Block, SBIT. Admissions will be made strictly as per the guidelines of the Convener, TGECET-2024, Hyderabad. The last date for submission of application along with copies of relevant certificates is **29-07-2024 by 5 PM.**

Date: **25-07 -2024**

**Dr. G. Raj Kumar,** M.Tech., Ph.D., Principal — **Sri G. Krishna,** M.Sc., M.Ed., Chairman

Mobile: **9963052872**, Ph.No.**8712112331**, **8712712331**, **www.sbit.ac.in; principal@sbit.ac.in**

# ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

### బిజెపి మండల అధ్యక్షుడు కొండ గోపి



**చింతకాని సూర్య మేజర్ న్యూస్ :** చింతకాని మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన భారతీయ జనతా పార్టీ చింతకాని మండల అధ్యక్షుడు కొండా గోపి ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధా కార్యదర్శి శ్యామ్ రాథోడ్ మరియు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు చావా కిరణ్ హాజరయ్యారు. రాబోయే రోజులలో మండలంలోని ప్రజా సమస్యలపై, ఇతరత్రా సమస్యలపై భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రజల తరఫున నిరంతరం పోరాడుతామని ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు చేయడానికి తమ సిద్ధంగా ఉన్నామని నిరంతరం ప్రజలకి అందుబాటులో ఉంటామని ప్రజా సమస్యలపై ప్రభుత్వాలను ఎండగడుతూ పార్టీ బలోపేతం కోసం పనిచేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుందాం అనంతరెడ్డి అనగాని రామారావు, ఇమ్మడి సత్యనారాయణ, కోయన్ని నరిసిమ్మరావు, గోదా మంగయ్య, సత్తెనపల్లి గోపి, విగ్నేష్, సత్యమూర్తి నాగ చారి తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

# రాఘవపురం బస్టాండ్ దగ్గర రోడ్డుకి గుంట పూడ్చివేత



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:** వెంకటాయపాలెం నుంచి చింతకాని వెళ్లే ప్రధాన రహదారి నిత్యం రద్దీగా ఉండే రోడ్డు రాఘవపురం బస్టాండ్ దగ్గర మిషన్ భగీరథ పైప్లైన్ రోడ్డు తవ్వి పైప్ లైన్ వేయటం జరిగింది, ఆ ప్రాంతంలో గుంట ఏర్పడి వాహనదారులకు నిత్యం ప్రమాదంగా తయారయి రోజు ఒకరు ఇద్దరు కిందపడి యాక్సిడెంట్లు జరుగుతున్నాయి, చింతకాని ఎస్ఐ నాగుల్ మీరా సూచన మేరకు రాఘవపురం యూత్ ఆధ్వర్యంలో గుంట పడిన ప్రదేశాన్ని కంకర, డస్ట్, మట్టి పోసి రోడ్డు లెవెల్ గా చేయడం జరిగింది, వాహనదారులు రోడ్డుపై వెళ్లేవాళ్లు ఆగి మరి అభినందించడం జరిగింది, వాహనదారులు బ్రేక్ వేయకుండా ప్రశాంతంగా ప్రయాణం కొనసాగిస్తున్నారు, ఈ కార్యక్రమంలో అబ్బూరి మహేష్, దొబ్బల జగదీష్, మామిళ్ళపల్లి రాజేష్, పుట్ట బంతి సుదర్శన్, కొత్తకొండ్ల మురళి, ధర్మపురి నాగేశ్వరరావు, పాలకుర్తి సుదర్శన్, సింగారపు కోటి, సురేష్, చలమల నరేష్, సామల అఖిల్, దొబ్బల వెంకటేశ్వర్లు, ఉపేందర్, గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

# లంకాసాగర్ ప్రాజెక్టు జలాలు విడుదల

### ప్రారంభించిన కాంగ్రెస్ నేత మట్టా దయానంద్



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** లంక సాగర్ ప్రాజెక్ట్ జలాలను పంట పొలాలకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విడుదల చేశారు. ఇటీవల ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలకు పెనుబల్లి మండలం అడవి మల్లెల గ్రామంలోని లంక సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యంతో జలకళ సంతరించుకుంది. గురువారం లంక సాగర్ ప్రాజెక్టు వద్ద జ్యోతిని వెలిగించి గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తూములను తెరిచి పంట పొలాలకు డాక్టర్ మట్టా దయానంద్ నీటిని విడుదల చేశారు. పంట పొలాలకు నీటిని విడుదల చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్ట రాగమయి, డాక్టర్ దయానంద లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఈఈ శ్రీనివాసులు, జె ఈ రామారావు, జెఈ కిరణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరావు, సోమరాజు సీతారామారావు, చీకటి రామారావు, చీకటి చిన్న నరసింహారావు,రాజబోయిన కోటేశ్వరరావు, దూదిపల్ల ప్రసాద్, మేకతొట్టి కాంతయ్య, గోగినేని రమేష్, వంగ నిరంజన్ గౌడ్, పిల్లి నవజీవన్, బెల్లంకొండ చలపతిరావు, పెనుబల్లి మండల ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# నిబద్ధతగల కార్యకర్తను కోల్పోయాం లెనిన్ అంత్యక్రియలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** సిపిఐ(ఎం) పట్ల అత్యంత విశ్వాసము,అంకితభావం, నిబద్ధత కలిగిన కార్యకర్తను కోల్పోయామని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. గురువారం మండలంలోని ముఠాపురం గ్రామంలో గుండెపోటుతో మరణించిన పార్టీ మాజీ మండల కమిటీ నాయకులు చావ లెనిన్ అంత్యక్రియల్లో తమ్మినేని పాల్గొన్నారు.తొలుత లెనిన్ భౌతికకాయంపై ఎర్రజెండా కప్పి,పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ చావా లెనిన్ పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ పార్టీ అభివృద్ధికి,ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు.విద్యార్థి దశలో ఎస్ఎఫ్ఐ ఉద్యమాల్లోను,డివైఎఫ్ఐ, రైతు సంఘం నాయకునిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేసి ప్రజల ఆదరాభిమానాలు పొందారన్నారు.లెనిన్ ఆకస్మిక మరణం పార్టీ అభివృద్ధికి తీరని లోటు అన్నారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.లెనిన్ అంత్యక్రియల్లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు,బుగ్గవీటి సరళ,సిపిఐ నాయకులు భాగం హేమంతరావు పాల్గొని నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు,ఏటుకూరి రామారావు,రచ్చ నరసింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, దుగ్గి వెంకటేశ్వర్లు,రాసాల కనకయ్య,తోటకూరి రాజశేఖర్,ఏలూరి రంగారావు,గుగులోతు రామచంద్రు,ఏలూరి రామారావు, గుగులోతు వీరు,ఎలమద్ది వెంకటేశ్వర్లు, ఎల్లమద్ది లెనిన్ బిజెపి నాయకులు నున్న రవికుమార్,కాంగ్రెస్ నాయకులు గుడిమల్ల మధు,వివిధ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు,పెద్ద సంఖ్యలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో ప్రజారంజక బడ్జెట్

### ప్రజలకు మేలు చేసే బడ్జెట్ ప్రవేశపెట్టిన ప్రభుత్వానికి అభినందనలు

### హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకుడు పెండ్ర అంజయ్య



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్..** ప్రజా ప్రభుత్వంగా ప్రజాదారణ పొందుతున్న తెలంగాణ ప్రభుత్వం అద్భుతమైన ప్రజాపరిపాలన పరమైన బడ్జెట్ ను ప్రవేశపెట్టారని, ఈ బడ్జెట్ పట్ల ప్రజలందరు హర్షం వ్యక్తం చేస్తున్నారని కూసుమంచి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య హర్షం వ్యక్తంచేశారు. గురువారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై స్పందించిన అంజయ్య ప్రభుత్వానికి ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వాలు ప్రజా సంక్షేమం కాకుండా కాంట్రాక్టర్లకు మేలు చేసే విధానపరమైన బడ్జెట్ ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారంజక బడ్జెట్ ను ప్రవేశపెట్టారని తెలిపారు. నిత్యం ప్రజల కోసం, ప్రజా సంక్షేమం కోసం పాటు పడేది ఇందిరమ్మ ప్రభుత్వమని అన్నారు. ప్రజా సంక్షేమే లక్ష్యంగా నిధులు కేటాయింపు జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు హామీలను కచ్చితంగా అమలు చేసే లక్ష్యంగా, అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా రాష్ట్ర మొదటి బడ్జెట్ ను సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలిసి అద్భుతమైన బడ్జెట్ ను రూపకల్పన చేశారని అన్నారు. రైతులను రాజులను చేయాలనే లక్ష్యంతో రైతు రుణమాఫీ చేసి రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ధీమా వ్యక్తంచేశారు. విద్యా, వైద్యం, మౌళిక వసతులకు ఎక్కువ నిధులను కేటాయించారని స్పష్టం చేశారు. పంచాయతీలకు ఎక్కువ నిధులు కేటాయింపు చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు. ఇంత మంచి బడ్జెట్ ప్రవేశపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి , ఆర్థికశాఖ, డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారికి, మంత్రివర్గానికి హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఇంత మంచి బడ్జెట్ ప్రవేశపెట్టినప్పటికి అభినందించాల్సింది పోయి ప్రతిపక్షపార్టీలు విమర్శలు చేయడం సరైంది కాదన్నారు. వేల కోట్ల రూపాయలను అప్పుల ఊబిలో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అద్భుత పాలనతో ఆదాయం వైపు తీసుకెళ్ళి, 2లక్షల91వేల159 కోట్ల బడ్జెట్ ను ప్రవేశపెట్టడం సాధారణ విషయం కాదన్నారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం దేశంలో బెస్ట్ రాష్ట్రంగా నిలుస్తుందన్నారు.

# ప్రజల ఆరోగ్య విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు – డాక్టర్ దయానంద్







*ప్రజలకు వైద్యులు నిత్యం అందుబాటులో ఉండాలి*

*లంక సాగర్ పిహెచ్సి ని పరిశీలించిన కాంగ్రెస్ నేత దయానంద్*

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వైద్య రంగానికి పెద్ద పీట వేసిందని ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు, వైద్య సిబ్బంది ప్రజలకు అన్ని సమయాలలో అందుబాటులో ఉండాలని ప్రజల ఆరోగ్య విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని రాష్ట్ర కాంగ్రెస్ నేత డాక్టర్ మట్టా దయానంద్ అన్నారు. గురువారం పెనుబల్లి మండలంలోని లంకా సాగర్ ప్రాథమిక హెల్త్ సెంటర్ ని ఆయన సందర్శించి పరిశీలించారు. ఆసుపత్రిలోని వైద్యులు, సిబ్బందితో రోగుల ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ మట్ట మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ప్రతి ఒక్కరికి రూ. 10 లక్షలు వైద్య ఖర్చులకు అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య పరీక్షలు, వైద్య సహాయం తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వ వైద్యులు ఆసుపత్రి సిబ్బంది రోగులకు అన్ని సమయాల్లో అందుబాటులో ఉండాలని ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్య సహాయం అందించాలని వైద్యాధికారులకు సూచించారు.

# బదిలీపై వెళ్లిన ఏ ఎస్.డబ్ల్యూ ఓ .శ్రీలతకు ఘన సన్మానం



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఖమ్మం డివిజన్ సహాయ సంక్షేమ అధికారిగా పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ఏ.శ్రీలత కు తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరమ్, ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో, జిల్లా అధ్యక్షులు, కోటపాటి రుక్మారావు అధ్యక్షతన ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతిగృహం (బి) ఖమ్మం లో ఘన సన్మానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్ డబ్ల్యూ ఓ శ్రీలత గత ఏడున్నర సంవత్సరాలుగా ఖమ్మం డివిజన్లో తమ విధులు సక్రమంగా నిర్వర్తించారని ,ఖమ్మం డివిజన్ ను అన్ని రంగాల్లో ముందుకు నడిపించారని ,బదిలీ అయిన చోట కూడా మంచిగా పని చేస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు మాట్లాడుతూ శ్రీలత మేడం ఖమ్మం వచ్చిన సందర్భంలో స్వర్గీయ తుమ్మలపల్లి రామారావు వారికి వెన్నుదన్నుగా ఉండి ముందుకు నడిపించారన్నారు., ఆ స్ఫూర్తితో కస్తాల సత్యనారాయణ ఆశీస్సులతో,. శ్రీలత మేడం ఖమ్మం డివిజన్ ని, జిల్లాలోనే ఆదర్శంగా ముందుకు నడిపించారు, భవిష్యత్తులో మంచి ప్రమోషన్ తీసుకొని గొప్ప పేరు తెచ్చుకోవాలని చెప్పడం జరిగింది. అదేవిధంగా ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలందరూ శ్రీలత డిపార్ట్మెంట్ కు చేసిన సేవలను కొనియాడటం జరిగింది. సందర్భంగా బదిలీపై వెళ్లిన హెచ్ డబ్ల్యు ఓ.మాధవిని కూడా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం ఖమ్మం జిల్లా కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు, అసోసియేటెడ్ అధ్యక్షులు ఎం.వీరయ్య, ఖమ్మం ఇన్చార్జీ ఎస్ డబ్ల్యు ఓ అబ్దుల్ రహూఫ్, హెచ్ డబ్ల్యు ఓ లు కొత్త వెంకటేశ్వర్లు, కె.మురహరి,ఎస్.వెంకటరెడ్డి, టి.స్టాలిన్, యన్.విజయ,. యం.విజయలక్ష్మి, యం.కోమలి, బేగం, అబ్దుల్ సత్తార్, జి.వినోద, సి.హెచ్.మాధవి, జి.వరలక్ష్మి, ఆర్.నాగరాజు, అన్వర్, ఓదెలు ,శ్రీధర్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదంలో యువ రైతు దుర్మరణం

**ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన శునకం**

**నివాళులు అర్పించిన డాక్టర్ మట్టా దయానంద్**





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** రామచంద్రపురం గ్రామంలో విషాదం నెలకొంది. దమ్మపేట మండలం గణేషన్ పాడు వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పెనుబల్లి మండలానికి చెందిన తాటి శ్రీను (40) అనే రైతు మృతి చెందాడు. పెనుబల్లి మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన తాటి శ్రీను తన భార్య గుమ్మడివల్లి గ్రామంలో పుట్టింటికి వెళ్ళింది. గుమ్మడి వల్లిలోని భార్య వద్దకు వెళ్లేందుకు తన ద్విచక్ర వాహనంపై రామచంద్రపురం నుండి గుమ్మడి వల్లికి బయలుదేరాడు. మార్గమధ్యంలో దమ్మపేట మండలం గణేషన్ పాడు వద్ద రహదారిపై ద్విచక్రవానికి అకస్మాత్తుగా కుక్క ఢీకొట్టడంతో అదుపుతప్పి రోడ్డుపై పడిపోయాడు. తీవ్రంగా గాయపడిన తాటి శ్రీను అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. శ్రీను మరణంతో రామచంద్రపురం గ్రామంలో విషాదఛాయలనుకున్నాయి. ఏరుగట్ల మాజీ సర్పంచ్ స్థానిక కాంగ్రెస్ నాయకులు కరీముల్లా ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నేత డాక్టర్ మట్ట దయానంద్ శ్రీను పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

# అందరికీ సంతృప్తికరమైన బడ్జెట్

**కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపల్లి భాస్కర్ గౌడ్....**



**చింతకాని సూర్య మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్లో అన్ని రంగాలకు కేటాయింపులు సమృద్ధిగా జరిగాయని ఇది అన్ని రంగాల వారిని సంతృప్తిపరిచే విధంగా ఉందని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుపల్లి భాస్కర్ గౌడ్ అన్నారు. తెలంగాణ పూర్తి స్థాయి బడ్జెట్ 2,91,191కోట్లు అయితే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నాటికి 75577కోట్ల అప్పు ఉంటే అది ఈ ఏడాది డిసెంబర్ 6లక్షల 71 వేల కోట్ల కు చేరిందాని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 42 వేల కోట్ల బకాయిలు చెల్లింపులు చెల్లించటం జరిగిందని ఆయన అన్నారు. అన్ని రంగాలకు ఇంత పెద్ద మొత్తంలో నిధులు కేటాయించటం ఇదే మొదటిసారి అని అన్నారు. గృహనిర్మా ణం రోడ్డురవాణా మహిళలకు ఉచిత రవాణా జిహెచ్ఎంసి పరిధిలోని మెట్రో విస్తరణ మూసీ నది రూపురేఖలు మార్పు కొరకు ఇలా తదితర అన్ని రంగాలకు ఇంత గొప్పగా నిధులను కేటాయించిన తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి విక్రమార్కకు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఇరిగేషన్, విద్య, వైద్య రంగాలకు తగ్గిన కేటాయింపులు

**సీతారామ ప్రాజెక్టుకు అరకొర కేటాయింపులు**

**సంక్షేమానికి కేటాయించిన నిధులు ఖర్చు చేయాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** గురువారం నాడు తెలంగాణ అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్లో నీటిపారుదల, విద్య, వైద్య రంగాలకు గత బడ్జెట్లకంటే బాగా కేటాయింపులు తగ్గించారని,సీతారామ ప్రాజెక్టుకు అరకొరగా నిధులు కేటాయించారని ,ఈ కేటాయింపులు చూసినట్లయితే 2030 నాటికి కూడా ఈ ప్రాజెక్టు పూర్తిఅయ్యే అవకాశాలు లేవు అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు పేర్కొన్నారు. ప్రాజెక్టుకు, నిర్వహణకు కలిపి 791 కోట్లు మాత్రమే కేటాయించారని, దీనిలో నిర్వహణకే అధిక మొత్తం ఖర్చు చేయబడతాయన్నారు. ప్రాజెక్టు నిర్మాణం నత్తనడకన సాగే అవకాశం ఉందని, అలాగే విద్య, వైద్య రంగాలు సామాన్యుడికి అందకుండా పోయాయన్నారు. ఈ రంగాలలో కార్పొరేట్ దోపిడీ పెరిగిందని,అందరికీ విద్య, వైద్యాన్ని ఉచితంగా అందించే విధంగా కేటాయింపులు చేసి సామాన్యులకు అందుబాటులోకి తేవాల్సిన ప్రభుత్వం గతానికంటే భారీగా కేటాయింపులు తగ్గించారన్నారు. విద్య, వైద్యం అందరికీ అందితేనే నిజమైన అభివృద్ధి సాధ్యం అవుతుందని సంక్షేమ రంగానికి కేటాయింపులు గతం కంటే పెరిగాయన్నారు.ఈ పద్దు కింద కేటాయించిన నిధులను పూర్తిగా ఖర్చు చేయాలని సాధారణంగా సంక్షేమం పేరుతో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ రంగాలకు కేటాయిస్తూనే ఆ నిధులు ఖర్చు చేయకుండా దారిమళ్ళించే పద్ధతి గతం నుండి అమలు జరుగుతందన్నారు. అలా కాకుండా పూర్తిగా ఖర్చు చేయాలని,వ్యవసాయ రంగానికి, రైతు కూలీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కావాలంటే 80 వేల కోట్ల రూ.లకు పైగా అవసరమవుతాయి. కానీ 72 వేల కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. వీటిని పూర్తిగా ఖర్చు చేసినా సరిపోవు అని పైగా పూర్తిగా ఖర్చు చేయాలన్నారు.ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయాలని ,అందుకనుగుణంగా బడ్జెట్లో సవరణలు చేసి, నిధులు కేటాయించాలన్నారు. సీతారామ ప్రాజెక్టు పూర్తి అయితే ఉమ్మడి ఖమ్మం జిల్లా, మహబూబాబాద్ జిల్లాలలో 9 లక్షల ఎకరాలకు పైగా సాగయ్యే అవకాశం ఉందని, అలాంటి ప్రాజెక్టు 2007 నుండి నత్త నడకన సాగుతుంది. తెలంగాణ వచ్చినా సాకారం కాలేదు. మంత్రులు చెప్పే మాటలకు, బడ్జెట్ కేటాయింపులకు ఏ మాత్రం పొంతన లేదు. కనుక దీనిని సవరించి సీతారామ ప్రాజెక్టుకు ఈ బడ్జెట్లో కనీసం 3 వేల కోట్లు కేటాయించాలని పేర్కొన్నారు

# రక్తదానం చేసిన జర్నలిస్ట్ ప్రశాంత్ (చెర్రీ)..



**వైరా టౌన్ సూర్య న్యూస్:** స్థానిక నియోజకవర్గ 6టీవీ రిపోర్టర్ జి ప్రశాంత్ (చెర్రీ) గురువారం రక్తదానం చేశారు. నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాసు నాయక్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ప్రశాంత్ రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు అనంతరం ప్రశాంత్ మాట్లాడుతూ గతంలో కూడా అనేకసార్లు రక్తదానం చేసినట్లు తెలిపారు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జన్మదినం సందర్భంగా రక్తదానం చేయడం సంతోషంగా ఉంది అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు పమ్మి అశోక్ ,జిల్లా నాయకులు కోసూరి శ్రీను, కర్నాటి హనుమంతరావు ,మహేష్ పలువురు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే దంపతుల ఆదేశాల మేరకు ప్రజల సమస్యలు తీర్చడమే నా కర్తవ్యం

*సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కీసర మోహన్ రెడ్డి*



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ 25 :** మండల పరిధిలోని పేరువంచ గ్రామానికి చెందిన (రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు) కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీసర మోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర మంత్రి,పొంగులేటి ,సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ విజయకుమార్ ల ఆదేశాల మేరకు,పేరువంచ గ్రామాన్ని తీర్చి దిద్దడమే నా లక్ష్యమని, గ్రామ పంచాయితీ లో నిధులు లేనందువల్ల గ్రామంలో ప్రజలు వీది దీపాలు లేక నానా అవస్థలు పడుతున్నారని, మోహన రెడ్డి తన దాతృత్వాన్ని చాటుకొని తన సొంత పైకము సుమారుగా రూ,25 వేల రూపాయల తో వీధి దీపాలు వెలిగించారు. వీటితో పాటు గ్రామ పంచాయితీ ట్రాక్టర్ బ్యాటరీ కి రూ,10,000 ఇవ్వడం జరిగింది.అంతే కాకుండా, గ్రామంలో ప్రజలు ఏటువంటి ఇబ్బందులు పడుతున్నా కూడ మోహన రెడ్డి దృష్టికి వస్తే వేణు వెంటనే అటువంటి వారి సమస్య పై దృష్టి సారించింది ఆ సమస్య అయ్యేంత వరకు పట్టు వీడని విక్రమార్కుడు లా అటువంటి వారి సమస్యలు తీర్చడమే తన లక్ష్యమని ఆయన తెలిపారు. అందులో భాగంగా, పంచాయితీ ట్రాక్టర్ బ్యాటరీ లేక ప్రక్కన పెట్టవలసి వచ్చిందని గ్రామంలో కొందరు విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్ళగా, దానిని కూడా,తీసుకువస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారని, స్థానిక ప్రజలు అంటున్నారు. ఏది ఏమైనా, నా చివరి శ్వాస వున్నంత వరకు ప్రజల సమస్యలు తీర్చడమే నా కర్తవ్యం అని ఆయన తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.అనంతరం పేరువంచ గ్రామ ప్రజలు కీసర మోహన్ రెడ్డి కి హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 26 జూలై 2024

# ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలు

### -రాందాస్ నాయక్ పై పాడిన పాటల సిడి విడుదల చేసిన లేళ్ల





**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)-**
మండల కేంద్రం లో వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పుట్టిన రోజును గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షు లు మాలోత్ మంగీలాల్ ఆధ్వర్యంలో జరిగిన ఎమ్మెల్యే పుట్టిన రోజు వేడుకల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని కేక్ కట్ చేసారు. ముందుగా వైయస్ఆర్ విగ్రహం ఎదుట ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పై పాడిన పాటల సీడీ ని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో వెంకటరెడ్డి విడుదల చేసారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద టపాసులు కాల్చుతు డీజే పాటలతో పండుగ సందడి నెలకొల్పారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట ఎమ్మెల్యే కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కత్తిరించి మిఠాయిలు పంచుకున్నారు. నియోజకవర్గ అభివృద్ధి పథంలో నడిపేందుకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అహర్నిశలు కృషి చేస్తున్నారని, ఆయురారోగ్యాలతో ఎలాంటి పుట్టినరోజు లను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెంగన్నపాలెం ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు,నున్న కృష్ణయ్య,యల్లంకి చిన్న నాగేశ్వరరావు, వేల్పుల నరసింహారావు, పోతురాజు నాగరాజు,చౌడం నరసింహారావు, నవీన్ల రాథోడ్, లచ్చు నాయక్, కొలిపాక వెంకటేశ్వర్లు, రామిశెట్టి నాగేశ్వరరావు, భానోత్ ధర్మానాయక్, మిరియాల కిరణ్, ఆర్కే నాయుడు,లక్ష్మి నారాయణ, భాస్కర్, అనుగంటి లక్ష్మి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయవద్దు



**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-**
వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నది కాబట్టి ప్రజలు ఆరోగ్యం విషయంలో అశ్రద్ధ చేయకూడదని సత్యనారాయణపురం వైద్యాధికారి డాక్టర్ దివ్య నయన అన్నారు.మండలంలోని సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం మారుమూలన ఉన్న ఎర్రబోరు గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో నలుగురు జ్వర పీడితులకు రక్త పరీక్ష చేసి చికిత్సను అందించారు.

30 మందికి సాధారణ వ్యాధులకు మందులు ఇచ్చారు.ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ దివ్య నయన మాట్లాడుతూ గృహాల ఆవరణలలో నీటి నిల్వలు లేకుండా చూడాలని, దోమతెరలు తప్పనిసరిగా వాడాలని, అనారోగ్యం వస్తే అశ్రద్ధ చేయకుండా వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. వీధులలో నీటి నిల్వలు లేకుండా చూడాలని పారిశుధ్య పనులు చేపట్టాలని గ్రామపంచాయతీ కార్యదర్శికి సూచించారు. ఈ వైద్య శిబిరంలో డిపిఎంఓ చింత సత్యనారాయణ, హెచ్ ఎస్ కనకదుర్గ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# డిసిసిబిలో రూ 121 కోట్లల రైతుల రుణమాఫీ చేసాం

### - డిసిసిబి చైర్మన్ దొడ్డపాటి వెంకటేశ్వరరావు



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) -**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీలో భాగంగా ఖమ్మం డిసిసిబి బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకున్న రూ 121 కోట్ల 63 లక్షల 40 వేల 361 రూపాయలు రుణమాఫీ చేసామని ఖమ్మం డిసిసిబి బ్యాంక్ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఉన్న డిసిసిబి బ్యాంకును ఆయన ఆకస్మికంగా సందర్శించారు. బ్యాంకులో ఉన్న రికార్డులను, పరిశీలించి రైతుల లోన్ల వివరాలను బ్యాంకు మేనేజర్ జి ప్రసన్న ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం డిసిసిబి బ్యాంకు పరిధిలో 1,69,864 మంది రైతులు రూ 9 వేల కోట్ల 80 లక్షలు పంట రుణాలను తీసుకున్నారని,ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతలో మాఫీ చేసిన రుణాలలో 37,628 మంది రైతులకు గాను రూ121 కోట్ల 63 లక్షల 40 వేల 361 లు మాఫీ అయ్యాయన్నారు. కొంతమంది రైతుల ఆధార్ లో, పాసుబుక్కులలో టెక్నికల్ ఇష్యూస్ రావడం వల్ల మాఫీ కాలేదని వాటిని కూడా సవరణలు చేసి మాఫీ చేస్తామన్నారు. ఈ నెల చివరి కల్లా లక్షా యాభై వేల లోపు ఉన్న రుణాలను, ఆగస్టు చివరి కల్లా రెండు లక్షల రుణాలను మాఫీ చేయడం జరుగుతుందన్నారు.. రుణాలు మాఫీ అయిన రైతులు మళ్లీ రుణాలు పొంది వ్యవసాయాన్ని పండుగల చేయాలన్నారు. బ్యాంకు రుణాలను సకాలంలో చెల్లించడం ద్వారా వడ్డీ శాతం తగ్గడంతో పాటు రాయితీ కూడా లభిస్తుంది అన్నారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గుంపెన గానుగు పాడు సహకార సంఘాల చైర్మన్లు బోయినపల్లి సుధాకర్, చెవుల చందర్ రావు, గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, ఎంపీటీసీ దారా వెంకటేశ్వరరావు, గుంపెన సొసైటీ మాజీ చైర్మన్ మేడా మోహన్ రావు, రాములు, ఫీల్డ్ ఆఫీసర్ పూర్ణ, గానుపాడు సొసైటీ సీఈఓ లంక నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఇల్లందు ఏరియా ఆధ్వర్యంలో వన మహోత్సవం





**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-**
కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు భారత దేశ వ్యాప్తంగా బొగ్గు గనుల నందు వృక్షరోపన్ అభియాన్-2024, తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం నాడు వన మహోత్సవాన్ని నిర్వహించారు. జే.కే5 ఉపరితల గని నందు ఈ కార్యకమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జి.యం జాన్ ఆనంద్ అధ్యక్షత వహించాగా, ముఖ్య అతిధులుగా ఇల్లందు యఫ్.డి.ఓ వెంకన్న,డియస్పి చంద్ర భాను, మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ యాదగిరి పాల్గొనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొగ్గు రంగం ప్రతి సంవత్సరం తమ ఉత్పత్తి, ఉత్పాదకత ను పెంచుతుంది. అదే విధంగా పర్యావరణం మరియు సమాజం సమానంగా సున్నితంగా ఉండాలని పర్యావరణ సంరక్షణ, హోస్ట్ కమ్యూనిటీ యొక్క శ్రేయస్సు పై దృష్టి సారించడంతో అనేక స్థిరమైన అభివృద్ధి కార్యక్రమాలను తీసుకుంటుందని అన్నారు. మైనింగ్ యొక్క పర్యావరణ పరిరక్షణ లో భాగంగా సమీపంలో నివసించే ప్రజలకు సులభంగా జీవించడంతోపాటు మెరుగైన వాతావరణాన్ని అందించడం మరియు భారతీయ బొగ్గు రంగం యొక్క ప్రాముఖ్యత మెరుగుపరచడం లక్ష్యం గా పని చేస్తుందాని, పర్యావరణ పరిరక్షణ కొరకు తవ్విన భూమి, ఓవర్ బర్డెన్ డంప్ ల మీద పర్యావరణం పునరుద్ధరణ, గనులలో మరియు చుట్టుపక్కల ప్లాంటేషన్, అవెన్యూ ప్లాంటేషన్, వృక్ష, జంతుజాలం పునరుద్ధరణ వంటి కార్యకలాపాల ద్వారా మైనింగ్ ప్రాంతాలలో మరియు చుట్టూ పక్కల పచ్చదనాన్ని మెరుగుపరచడం కొరకు బొగ్గు కంపెనీలు కీలక పాత్ర పోషిస్తునాయని అన్నారు.ఈ వృక్షరోపన్ అభియాన్ ప్రారంభించడం ద్వారా బొగ్గు కంపెనీలు హరితీకరణ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నాయని, సింగరేణి సంస్థ ఇప్పటి వరకు 7 కోట్ల మొక్కలను నాటి వాటిని సంరక్షిస్తుందని తెలిపారు. తదుపరి అతిధుల చేతుల మీదుగా పరిసర ప్రాంత ప్రజలకు, పాఠశాల విద్యార్ధులకు పండ్ల మొక్కలను అందజేశారు.ఈ కార్యక్రమంలో యస్ఓటూజియం మల్లారపు మల్లయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు, డిజియం(పర్సనల్) జి.వి మోహన్ రావు, పర్యావరణం ధనుంజయ రెడ్డి, అధికారుల అధికారుల సంఘం అధ్యక్షుడు శివ ప్రసాద్, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం ఉపా అధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు కిషన్, వెంకటేశ్వర్లు, అంజి రెడ్డి, శివ కుమార్, సుధాకర్, సాయి స్వరూప్ ,ఉద్యోగులు పాల్గొన్నారు.

# మావోయిస్టులకు,పోలీసులకు మధ్య కాల్పులు

### -కాల్పుల్లో దళ సభ్యుడు ఆశోక్ మృతి
### -ఏజెన్సీ గ్రామాల్లో భయాందోళన
### -అప్రమత్తమైన సరిహద్దు మండలాల పోలీసులు





**గుండాల, సూర్య (మేజర్న్యూస్) -**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, వరంగల్ జిల్లా సరిహద్దులో మావోయిస్టులకు పోలీసులకు గురువారం ఉదయం కాల్పులు జరిగినట్లు సమాచారం. ఈ కాల్పుల ఘటనలో దళ సభ్యుడు ఆశోక్ అనే మావోయిస్టు మృతి చెందినట్లు పోలీసులు వివరాలు వెల్లడించారు. కొన్ని సంవత్సరాల తర్వాత గుండాల అడవుల్లో తుపాకులు మోత మోగడంతో ఏజెన్సీ గ్రామాల, ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.ఈ కాల్పుల ఘటనలో మావోయిస్టులు ఎంతమంది ఉన్నారని, పోలీసులు అన్వేషిస్తున్నారు. గుండాల మండలంలోని దామరతోగు సరిహద్దు ప్రాంతంలోని అల్లిగూడెం, బొల్లెపల్లి అడవుల్లో ఈ కాల్పులు జరగడంతో గుండాల, కరకగూడెం, మణుగూరు, పినపాక పోలీసులతో పాటు, ములుగు జిల్లాలోని మంగపేట, తాడ్వాయి, ఏటూరునాగారం, పోలీసులు అప్రమత్తమయ్యారు.ఎంతమంది మావోయిస్టులు ఈ కాల్పుల్లో పాల్గొన్నారనేది పోలీసులు అంచనా వేస్తున్నారు. కాల్పులు జరిగిన ప్రాంతంలో మావోయిస్టులు ఎంతమంది ఉన్నారని, తప్పించుకున్న మావోయిస్టుల కోసం అడవులను జల్లెడ పడుతున్నారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# న్యాయవాదులకు ఆరోగ్య భీమా కార్డులు పంపిణి



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) - మండల కేంద్రంలోని ఉన్న కోర్టు బార్ అసోసియేషన్ న్యాయవాదులకు గురువారం కోర్టు జూనియర్ సివిల్ జడ్జి బి రామారావు ఆరోగ్య బీమా కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఈ ఆరోగ్య బీమా కార్డుల ద్వారా న్యాయవాదుల కుటుంబాలలో రెండు లక్షల రూపాయల వరకు కుటుంబ సభ్యులకు భీమా వర్తిస్తుందని న్యాయవాదులు తెలిపారు. ఈ క్రమంలోనే ఆరోగ్య కార్డులు మంజూరు చేయటం పట్ల హర్ష వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లాయర్ల సంఘం అధ్యక్షులు మారం సతీష్ కుమార్, గొంది మురళీమోహన్, ఉడత లేని శ్రీనివాసరావు, లక్కినేని నరేంద్రబాబు, గోళ్ళ భవాని శంకర్, ఉదయ్ అరుణ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలచెరువు నీటిని విడుదల చేసిన ఆయకట్టు రైతులు



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని తుమ్మల చెరువు తూములు తీసి ఆయకట్టు కు ఆయకట్టు రైతులు నీళ్ళను గురువారం వదిలారు. తుమ్మల చెరువులో 17.5 అడుగుల నీళ్ళు వచ్చినందున ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నందున ఈ రోజు ఆయకట్టు రైతులు ఇరిగేషన్ అధికారుల అనుమతితో తూములు తీసి నీళ్ళు వదలడం జరిగింది. ఈ నీటిని మూడు కాలువలైన కుందారం,చదలవాడ, ఉరవాయ లకు నీళ్ళు వదలడం జరిగింది. ఈ నీటిని రైతులు వృథా చేయకుండా చివరి భూములకు నీళ్ళు అందేవిధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొండి కుంట గ్రామ మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, చెరువు నీటి సంఘం మాజీ చైర్మన్ తుక్కాని రామిరెడ్డి,ఆయకట్టు రైతులు ఆకిటి రవీందర్ రెడ్డి, పీనికేసి సుధాకర్ రెడ్డి, బద్దం వెంకట్ రెడ్డి,ముద్దం సైదిరెడ్డి, మరాసు సత్యనారాయణ, లష్కర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలను నిరాశ పరిచిన కేంద్ర బడ్జెట్

### -జారే సైనికుడు కాకా రమేష్



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) - తెలంగాణ రాష్ట్ర ప్రజలను కేంద్రం విడుదల చేసిన బడ్జెట్ నిరాశపరిచిందని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, జారే సైనికుడు కాకా రమేష్ ఆరోపించారు. ఈ నూతన బడ్జెట్ పట్ల ప్రజలు ఉద్యోగులు, వసంతృప్తితో ఉన్నారని అన్నారు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన ప్రసంగంలో తెలంగాణ ఊసు లేకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వాలకు ఎన్డీఏ పక్షాలకు వరాల జల్లులు కురిపించి ప్రతిపక్షంలో ఉన్న ప్రభుత్వాలకు కేంద్రం మొండిచేయి చూపించిందని విమర్శించారు.కొట్టపూరితంగా వ్యవహరి ంచిన కేంద్ర ప్రభుత్వ వ్యవహార శైలిని పూర్తిగా ఖండిస్తున్నావని రమేష్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ఎమ్మెల్యేలు మంత్రులు ఉన్నప్పటికీ తెలంగాణకు ఎటువంటి నిధులను కేటాయించకపోవడం పట్ల బిజెపి ఎమ్మెల్యేలలో ఎటువంటి చలనం లేదని ఈ క్రమంలోని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, లు బిజెపి పార్లమెంట్ సభ్యులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణకు ప్రత్యేక నిధులను మంజూరు చేయించాలన్నారు.

# ప్రభుత్వ ఐ.టి.ఐను సందర్శించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్





చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెంలోని ప్రభుత్వ ఐ.టి.ఐను జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ గురువారం సందర్శించారు. ఈక్రమంలో వారు ఐ.టి.ఐ లోని ప్రతి లాబ్, క్లాస్ రూమ్,ఆఫీసు రూమ్ ను పరిశీలించారు. ఇక్కడ పని చేయుచున్న స్టాఫ్ వివరాలు వారు చేయుచున్న పని గురించి అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ ఐ.టి.ఐ. కొత్తగూడెం కు కావలసిన వసతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందులో పని చేయుచున్న ప్రతి స్టాఫ్ మెంబర్ అవగాహన పెందుకొని పిల్లల కు మార్గదర్శకులుగా మెలగా లని, వారి ఉన్నత స్థితికి బాటలు వేయాలని తెలియజేసారు.ఈ సంస్థ లో స్టాఫ్ కొరత ఉన్నదని ముఖ్యముగా టెక్నికల్ స్టాప్, ఆఫీసు సబార్డినేట్స్ కొరత ఉన్నదని త్వరలో కాలీగా ఉన్న ఆఫీసు సబార్డినేట్స్ పోస్ట్స్ భర్తీ చేస్తామని హామీ ఇచ్చిచారు.అలాగే విద్యార్థినీ విద్యార్థుల ప్రాక్టికల్స్ గురించి రా మెటీరియల్, ఫర్నీచర్ కూడా దశల వారీగా కొరత తీరుస్తామని తెలియజేసారు. త్వరలోనే సంస్థకు సరిపడా కంప్యూటర్స్ ను అందజేస్తామని తెలియజేసారు. ప్రతి విద్యార్థినీ విద్యా ర్థులకు పుస్తకాలు కోరత లేకుండా అందజేయవలసినదిగా ఆదేశించారు ప్రభుత్వ ఐ.టి.ఐ. కొత్తగూడెం కు కాంపౌండ్ వాల్ చాలా ఎత్తు తక్కువగా ఉన్నదని, కావున ఉన్న కాంపౌండ్ వాల్ పై 'వై' షేప్ లో ఇనుప ముళ్లతీగ ఏర్పాటుకు సరియైన ప్రతిపాదనలు తయారు చేసి పంప వలసినదిగా ఆదేశించారు.అదేవిధంగా సంస్థ లోని ప్రతి లాబ్స్, క్లాస్ రూమ్స్, ఆఫీసు, ఆవరణ, పరిసరాలను పరిశుభ్రముగా ఉంచుకొన వలసినదిగా సూచించారు.టాటా టెక్నాలజీ సంస్థ తో టై అప్ అయి అడ్వాన్స్ టెక్నాలజి సెంటర్ (ఏ.టి.సి.) గా సెలెక్ట్ అయిన ప్రభుత్వ ఐ.టి.ఐ. లో బిల్డింగ్స్ కట్టుటకు ప్రతిపాదించిన స్థలమును పరిశీలించి, ఈ స్థలము చాలా లోతు ప్రదేశములో ఉన్న కరణముగా ఏ.టి.సి. బిల్డిం గ్స్ను ఎత్తుగా ఉన్న ప్రదేశములో నిర్మించాలని తెలిపారు. ఎత్తైన ప్రదేశములో ఉండి, ఉపయోగములో లేని పాడుపడి రేకులతో నిర్మించ బడిన (4) తూముల షడ్ ను నిర్మూలించి ఆ ప్రదేశములో ఏ.టి.సి. బిల్డింగ్స్ నిర్మిచవలసినదిగా ఏ.టి.సి. కొంట్రాక్టర్ ని ఆదేశించారు.

# సంక్షేమం, వ్యవసాయ శాఖ కేటాయింపులు సంతృప్తికరం

### -విద్య, వైద్యం, సాగునీటి రంగాలకు నిధులు పెంచాల్సింది
### -పోడుభూముల అంశాన్ని ప్రస్తావించకపోవడం సరైందికాదు
### -బడ్జెట్ పై సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- రాష్ట్ర బడ్జెట్లో సంక్షేమం, వ్యవసాయ రంగ కేటాయింపులు సంతృప్తికరంగా ఉన్నాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. గురువారం శాసనసభలో ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ పై సాబీర్ పాషా స్పందిస్తూ సంక్షేమానికి రూ.40వేల కోట్లు, వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.72,669 కోట్లు కేటాయించడం ఆహ్వానించదగినదే అయినా మారిన పరిస్థితుల్లో మరిన్ని నిధులు కేటాయించాల్సి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వ్యవసాయరంగం సంక్షోభంలో కూరుకున్న పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వమే వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. సాగునీటి రంగానికి మరింతగా నిధులు పెంచాల్సి ఉందన్నారు. గత పదేళ్ల కాలంలో యావత్ తెలంగాణ నిధులన్ని కాళేశ్వరానికే మళ్లించడంతో అనేక ప్రాజెక్టులు నిధులు లేక అసంపూర్తిగా ఉన్నాయని ఈ ప్రభుత్వమైనా పూర్తి చేసేందుకు నిధులు కేటాయించాలని కోరారు. గృహ జ్యోతి, ఉచిత బస్సు, మహిళా శక్తి పథకాలకు నిధులు కేటాయించడం ఆహ్వానించదగిన పరిణా మమ న్నారు. పోడుభూముల సమస్యపై బడ్జెట్టులో ప్రస్తావించకపోవడం సరైందికాదని, ఏజెన్సీ జిల్లాల్లో ఇది తీవ్రమైన సమస్య అని అన్నారు. విద్యా రంగానికి, ఇందిరమ్మ గృహ నిర్మాణాలకు కేటాయింపులు పెంచాలని, గత ప్రభుత్వం చేసిన అప్పులే ఇప్పుడు రాష్ట్రానికి శాపాలుగా మారా యని, వడ్డీ చెల్లింపులకే ఎక్కువ మొత్తం ఖర్చు చేయాల్సి వస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్ర అప్పు పెరుగుతుండడం ఆందోళనకరమైన విషయమని రూ. 75,877కోట్ల అప్పు భవిష్యత్తు తరాలపై తీవ్ర ప్రభావం చూపడంతో పాటు అభివృద్ధికి ఆటంకంగా మారుతుందని సాబీర్ అభిప్రాయపడ్డారు.

# మణుగూరు ఏరియా ఆసుపత్రి చరిత్రలో మొట్ట మొదటిసారిగా ఒకేరోజు12 కాన్పులు

### -సిబ్బందిని అభినందించిన ఎమ్మెల్యే ,కలెక్టర్, డిసిహెచ్ఎస్



మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)- మణుగూరు ఏరియా ఆసుపత్రి చరిత్రలో మొదటిసారిగా ఒకేరోజు 12 కాన్పులు జరగడం గురువారం జరిగింది. అందులో 07 ఆపరేషన్స్ చేయగా 05 సాధారణ కాన్పులు జరిగాయి. 12 మంది పిల్లలలో 08 మంది మగ పిల్లల పుట్టగా 04 ఆడపిల్లలు పుట్టారు. తల్లి బిడ్డలు అందరు క్షేమంగా ఉన్నారు. వీరందరూ మణుగూరు చుట్టుప్రక్కల ప్రాంతాలైన శివలింగాపురం, పినపాక, కరకగూడెం, అశ్వాపురం, పాల్వంచ, జానం పేట నుండి ఇక్కడకి కాన్పు కోసం రావడం జరిగింది. ఆసుపత్రి లో కేవలం ఒక గైనకాలజిస్ట్, ఒక అనస్టటిస్ట్ మాత్రమే ఉన్నారు. వారి పర్యవేక్షణలో కాన్పులు జరిగాయి. ఈ కాన్పులు చేసిన వారిలో డాక్టర్ భవాని,డాక్టర్ కృష్ణ ప్రసాద్, నర్సింగ్ ఆఫీసర్ కవిత, లలిత భాయ్, ఓటీ నర్సింగ్ ఆఫీసర్ బేబీ రాణి, కల్పన, లాల్ ఖాన్ లను పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, డిసిహెచ్ఎస్ రవిబాబు అభినందించారు. ఇలాగే భవిష్యత్తులో మంచి సేవలు అందించి ఆసుపత్రికి మంచి పేరు తీసుకురావాలని వారు సూచి ంచారు. ఇప్పటి వరకు ఏరియా ఆసుపత్రిలో 519 ఆపరేషన్ ద్వారా, 697 సాధారణ కాన్పులు మొత్తం 1215 కాన్పులు జరిగాయని ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ ఏరియా డా.సునీల్మజ్నేకర్ తెలియజేసారు.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు ప్రభుత్వం

## - ఎమ్మెల్యే రాగమయి



### – తెలంగాణ బడ్జెట్ హర్షనీయం

**సత్తుపల్లి / పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
తెలంగాణ అసెంబ్లీలో గురువారం ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా రంజక బడ్జెట్ అని సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి మీడియా పాయింట్ లో మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలోనే ఆర్థిక మంత్రి పట్టి ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉత్తమమైనదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు, మహిళలకు అధిక ప్రాధాన్యతనిచిందని హర్షం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని ఈ బడ్జెట్ తో రుజువైందని అన్నారు. ఈ బడ్జెట్ పేదల బడ్జెట్ అని అన్ని రంగాలను అభివృద్ధిపరిచే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ రూపొందించడం జరిగిందని అన్నారు.

# మత్స్య శాఖ అధికారికి సన్మానం

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**




ఖమ్మం జిల్లా మత్స్యశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఏడి రాజ నరసయ్య గారికి పూల బొకే ఇచ్చి శాలువతో సన్మానిస్తు శుభాకాంక్షలు తెలియజేసిన లంబాడ హక్కుల పోరాట సమితి కామేపల్లి మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు నాయక్ ఎమ్మార్పీఎస్ కామేపల్లి మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్ మాదిగ ఖమ్మం జిల్లా మత్స్యశాఖ నాయకులు మామిడి వెంకటేశ్వర్లు కొమినేపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘ డైరెక్టర్ తురక బిక్షం సభ్యులు బానోతు లక్ష్మ లావుడియా రామ తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బుక్స్ పంపిణీ




**వైరా. సూర్యమేజర్ న్యూస్:-**
వైరా లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో బ్రాహ్మణపల్లి అగ్రహారం లో ఉన్న మండల పరిషత్ ప్రాథ మిక పాఠశాలలో లయన్స్ క్లబ్ చార్టర్ మెంబర్ కీర్తిశేషులుపుతుంబాక కృష్ణమూర్తి సతీమణి లయన్ పుతుంబాక ఇంద్రాణి పుట్టినరోజు సందర్భంగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు బుక్స్ పెన్సిల్స్ ఎరేజర్స్ అందించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు మాట్లాడుతూ విద్యార్థులు మంచి చదువులు చదివి తల్లిదండ్రుల పేర్లు నిలబెట్టాలని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులే అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. లయన్స్ క్లబ్ ఆర్థిక ప్రోత్సాహంతో అనేక మంది విద్యార్థిని విద్యార్థులు చదువుల్లో రాణించి ఉద్యోగాల్లో స్థిరపడ్డారని అన్నారు. భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత కూడా ఉపాధ్యాయుల మీద ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అబ్బూరి రమేష్ ఉపాధ్యక్షులు కొల్లా రాంబాబు మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు %లా=నా% ఏపూరి రాజారావు కట్ల సురేష్ తాటికొండ రాము గజ్జల కృష్ణమూర్తి వై. బుచ్చి రామారావు పులి కృష్ణార్జునరావు పిచ్చిరెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి రిజ్వాన్ టీచర్ వై. సత్యావతి ఏ ఏ పీ ఎస్ చైర్మన్ పి జయశ్రీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వైరాలోమాళోత్ రామదాసు నాయక్ జన్మదిన వేడుకలు

**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**
వైరా అయ్యప్ప స్వామి దేవస్థానం నందు గౌరవ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ గారికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వైరా నియోజకవర్గ ప్రజలకు నిరంతరం సేవ చేసే భాగ్యం కలగాలని అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.. అనంతరం వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు వైరా నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత బహు బలహీన వర్గాల ఆశాజ్యోతి గిరిజన ముద్దుబిడ్డ అన్న అంటే టక్కున ఆగి ఆప్యాయతగా దగ్గర తీసుకొని ప్రేమ అనురాగాలను చూపించే గొప్ప నాయకత్వం కలిగిన మన గౌరవ శాసనసభ్యులు మాళోత్ రాందాస్ నాయక్ పుట్టినరోజు సందర్భంగా వారికి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది..అనంతరం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ రక్తదాన శిబిరంలో పెద్దఎత్తున యువజన కాంగ్రెస్ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొని ఉత్సాహంగా రక్తదానం చేసినారు రక్తదానం చేసిన వారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలా వెంకట నర్సిరెడ్డి, పొదిల హరినాథ్, ధర్నా రాజశేఖర్ రాజశేఖర్, తుళ్లూరు శరత్, ఎదనూరి శ్రీను (బుజ్జి), తోటకూర వీరబాబు, బత్తుల శ్రీను, మోస, ఇ. నరేష్, సురేష్, అమరలపూడి అఖిల్, అజ్మీరా బాబు, ప్రశాంత్, తదితరులు పాల్గొని ఎమ్మెల్యే గారు పుట్టినరోజు సందర్భంగా ఆపదలో ఉన్న వారికి రక్తం ఎంత అవసరమో తెలిసి రక్తదానం చేయడానికి పెద్ద ఎత్తున ముందుకు వచ్చినారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వైరా పురపాలక చైర్మన్ సూతకాని జైపాల్, కట్ల రంగారావు, రాంపూడి రోశయ్య, పొదిల హరినాథ్, పాలేటి నరసింహారావు, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, జడ్పీటిసి నంబూరు కనకదుర్గ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బీడీకే రత్నం, బిసి సెల్ మండల అధ్యక్షులు చప్పిడి వెంకటేశ్వరరావు, పల్లపు కొండలరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు కొప్పురావూరి శబరినాథ్, పనితి శ్రీను, వాడపల్లి రామారావు, ధర్నా రాజశేఖర్, మచ్చ వేంకటేశ్వరరావు (బుజ్జి), కన్నెగంటి నగేష్,





మీట్టపల్లి నాగేశ్వరరావు (నాగి), శ్రీరామనైన తిరుపతిరావు, మాజీ సర్పంచ్ ఇటికల మురళి, కర్నాటి హనుమంతరావు, మరికంటి శివ, బత్తుల గీత శ్రీను, పొట్టపల్లి శ్రీను, గుత్తా రామారావు, షేక్ సైదా, వెంపటి నాగేశ్వరరావు, శీలం నాగిరెడ్డి, శీలం చంద్రశేఖర్ రెడ్డి, పువ్వాళ్ళ రాము, కన్నెగంటి హుస్సేన్, పనితి సైదులు, సూర్యదేవర శ్రీధర్, కొమరనేని కిరణ్, మాడపాటి కిషోర్, గంగాదేవుల రాధకృష్ణ, మల్లు రామకృష్ణ, జవ్వాజి నాగరాజు, బండారు నాగరాజు, పమ్మి వెంకయ్య, ఇమ్మడి రామారావు, తోటకూర గోపి, తోటకూర వీరబాబు, ఏదునూరి శ్రీను, ఏదునూరి కోటయ్య, కట్ల సంతోష్, తుళ్లూరు శరత్, చీమల రాకేష్, వన్నాపురం కొండలు, పటాన్ జానీ, షేక్ పండు, వాకుడోతూ భీక్యా, గడసందుల దర్గయ్య, దురిశెట్టి నరసింహారావు, గూగులోత్ దుర్గ, షేక్ సైదా, మున్న యాదవ్, తడికమళ్ళ నాగేశ్వరరావు, సత్తేనపల్లి నరసిహారావు, జాలాది రామకృష్ణ, కొల్లి రమేష్, నరవనేని బుజ్జి, తేజావత్ స్వామి, గుజ్జర్లపూడి చార్లెస్, అమరలపూడి అఖిల్, పాల్గొన్నారు.

# వరి సాగులో నేరుగా వెదజల్లే పద్ధతి మేలు...

## -మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**
మండలంలోని జక్కేపల్లి గ్రామంలోని రామిని అనంతరామయ్య అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో నేరుగా వరి వెదజల్లే పద్ధతిని మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి వరి సాగును గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాటా ్లడుతూ ఈ వానాకాలంలో ఇంకా నార్లు



పోసుకొని రైతులు ఎవరైనా ఉంటే నేరుగా విత్తే పద్ధతులైనటువంటి వెదజల్లడం, డ్రం సీడర్ లాగడం, సీడ్ కం ఫర్టి డ్రిల్లు పద్ధతులను అవలంబించడం శ్రేయస్కరిమని సూచించారు. ఈ పద్ధతుల ద్వారా విత్తనాలపై పెట్టే ఖర్చు సగానికి సగం తగ్గడంతో పాటు నాటుపెట్టేందుకు కూలీల ఖర్చు కూడా తగ్గుతుందని సుమారు ఎకరానికి రూపా యలు 7000 నుండి 8000 వరకు ఆదా చేయవచ్చని అంతేకా కుండా నాటు పెట్టే విధానం లేనందువలన పంట కాలం 10 నుండి 15 రోజులు ముందుగా వస్తుందని, కూలీల కొరత సమస్యను కూడా అధిగమి ంచవచ్చని తెలి పారు. కావున అధిక సంఖ్యలో రైతులందరూ సులువైన ఈ పద్ధతులను అవలంబించి తక్కువ పెట్టుబ డితో అధిక దిగుబడిని సాధించవచ్చు అని పేర్కొన్నారు. అనంతరం అదే గ్రామంలో నేరుగా వెదజల్లిన వరి పొలాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సౌమ్య మరియు రైతులు పాల్గొన్నారు.

# పెద్దవాగు ప్రాజెక్ట్ ఆనకట్ట మరమ్మత్తు పనులు సత్వరమే చేపట్టాలని

## -ఇరిగేషన్ అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు

**సూర్య మేజర్ న్యూస్...**



ఈ వానాకాలం సీజన్ లోనే రైతులకు సాగునీరు పంటలకు అందే విధంగా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని మరమ్మత్తులు కోసం ఎస్టిమేట్స్ సిద్ధం చేయాలని మంత్రి తుమ్మల ఆదేశాలు ...తాత్కాలిక పనుల కోసం బండ్ ఫార్మేషన్ మరియు అప్రోచ్ కెనాల్ పనులు కోసం మూడున్నర కోట్ల తో ఎస్టిమేట్స్ సిద్ధం చేసిన ఇరిగేషన్ అధికారులు.....పెద్దవాగు ప్రాజెక్ట్ తాత్కాలిక మరమ్మత్తులు కోసం నిధులు మంజూరు చేయాలని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరిన మంత్రి తుమ్మల ,నిధులు మంజూరు చేయిస్తామని ఉత్తమ్



కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు.....అతి భారీ వర్షం వరదల తో పెద్దవాగు ప్రాజెక్ట్ ఆనకట్ట కు గండ్లు పడగా అర టీఎంసీ నీరు ఖాళీ అయింది. ఈ సీజన్ లోనే ప్రాజెక్ట్ ఆయకట్టు కింద పంటలు సాగు కోసం తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి సాగునీరు ఇవ్వాలని ఇరిగేషన్ అధికారులకు మంత్రి తుమ్మల స్పష్టం చేసారు. నిధులు మంజూరు చేయించే భాధ్యత నాది రైతులకు సాగు నీటి కష్టాలు రాకుండా చూడాలని కోరారు. పెద్దవాగు ప్రాజెక్ట్ మరమ్మత్తు పనులు కోసం సాయం అందించడం లో వెంటనే స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు..

# ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాగా సీతారాములు

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైరా నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చేస్తున్న కృషిని కొనియాడారు. పార్టీ అధికారంలో లేని సమయంలో ఎవరెన్ని ఇబ్బందులు పెట్టిన పార్టీ మారకుండా పార్టీని, తనని నమ్ముకున్న కార్యకర్తల కోసం నిబద్ధతతో ఉన్న రాందాస్ నాయక్ ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని భవిష్యత్ తో ఆయన మరిన్ని ఉన్నత స్థితిలో ఉండాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్ పర్సన్ కంచర్ల చంద్రశేఖర్, మాలోత్ కృష్ణ, బిక్కసాని నాగేశ్వరావు, ఏనుగుల అర్జునరావు, మోతుకూరి ధర్మరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి నర్సింహారావు, డీసీసీ మైనార్టీ ఉపాధ్యక్షులు కరీం పాషా, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, కొత్తగూడెం పట్టణ ఓబీసీ అధ్యక్షులు జయప్రకాష్, గరీబ్



పేట ఎంపీటీసీ కసనబోయిన భద్రం, జగన్, పెదబాబు, తంగెళ్ళ లక్ష్మణ్, కాసుల వెంకట్, ఎంఎ రజాక్, మాదా శ్రీరాములు, మేరెడ్డి జనార్దన్ రెడ్డి, సోషల్ మీడియా రాష్ట్ర సెక్రటరీ వీరాపురం రామ్ లక్ష్మణ్, లాల్ సింగ్ నాయక్, దేవిలాల్ నాయక్, బొల్లం ఉదయ్ కుమార్, బొబ్బల వెంకట్, జిల్లా, మండల, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# దామరతోగు అటవీప్రాంతంలో కూంబింగ్ ఆపరేషన్

## – నిషేధిత సీపిఐ మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు

కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని దామరతోగు అటవీప్రాంతంలో గురువారం అసంయుక్తంగా పోలీస్ బలగాలను మావోయిస్టుల కార్యకలా పాలను నిరోధించడం కోసం, శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పడం కోసం కూంబింగ్ ఆపరేషన్ చేపట్టినట్లు జిల్లా ఎస్పి రోహిత్‌రాజు ఒక ప్రకటనలో తెలిపారు. నిషేధిత మావోయిస్టు పార్టీ కమిటీకి చెందిన భద్రు, లచ్చన్నలతో పాటు దాదాపు 15 మంది నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ సభ్యులు ఆయుధాలతో అక్రమంగా, అప్రజాస్వామికంగా దామరతోగు, గుండాల, కరకగూడెం, తాడ్వాయి అటవీ ప్రాంతంలో సంచరిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ వ్యాపారస్తులను, రైతులను, కాంట్రాక్టర్లను బెదిరిస్తూ మావోయిస్టు పార్టీ కోసం చందాలు ఇవ్వాలని చెబుతూ వసూళ్లకు తెగబడుతున్నారని అందిన సమాచారం మేరకు కూంబింగ్ చేపట్టడం జరిగిందన్నారు. దామరతోగు అటవీ




ప్రాంతంలో కూంబింగ్ చేస్తున్న పోలీస్ బలగాలపై అకస్మాత్తుగా నిషేధిత మారణాయుధాలతో మావోయిస్టులు కాల్పులు ప్రారంభించినారు. పోలీస్ బలగాలు మావోయి స్టులను లొంగిపొమ్మని హెచ్చరించినప్పటికీ లెక్కచేయకుండా పోలీసు వారిని చంపాలనే ఉద్దేశ్యంతో చుట్టుముట్టి ఇంకా కాల్పులు అధికంగా జరుపుతుండగా, తప్పనిసరి పరిస్థితులలో మావోయిస్టులను నివారించడానికి తిరిగి వారిపై పోలీసులు ఎదురుకాల్పులు జరిపారని పేర్కొన్నారు. తర్వాత మావోయిస్టుల వైపు నుండి కాల్పులు ఆగిపోగానే కాల్పులు జరిగిన ప్రాంతాన్ని సోదా చేయగా ఆలివ్‌గ్రీన్ దుస్తులు ధరించిన 25 సంవత్సరాల యువకుడి మృతదేహం, 303, ఎస్ఎల్ఆర్ ఆయుధాలు, మందుగుండు సామాగ్రి, విప్లవ సాహిత్యం, తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. తప్పించుకున్న నిషేధిత సీపిఐ మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

# రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ వంట కార్మికులకు అమలు చెయ్యాలి

## – కులాల పేరుతో విద్యార్థులకు మెనూ బిల్స్ ఎలా ఇస్తారు

## – ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అందిస్తున్న వంట కార్మికులకు ఎన్నికల ముందు కాంగ్రెస్ అధినేత రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లో 10 వేలు నెల వేతనం అందిస్తాం అన్న హామీ అమలు ఇంకా నోచుకోలేదు అని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ కాంగ్రెస్ ప్రభుత్వంకు గుర్తు చేశారు, గురువారం కొత్తగూడెం శేషగిరి భవన్ లో జరిగిన మిడ్డే మిల్ వర్కర్స్ జిల్లా కమిటీ సమావేశం లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్యతో కలిసి మాట్లాడుతూ స్వంత పెట్టుబడి ఎదురు పెట్టి కన్న బిడ్డల్లా పాఠశాలకు వచ్చిన విద్యార్థుల కు పౌష్టికాహారం అందిస్తున్న తెలంగాణ ఆడబిడ్డ





చేయటం దురదృష్టం కరం అని నరాటి ప్రసాద్ అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అడుగు జాడల్లోనే కొత్త కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుంది అని అడిగిన వారికి సున్నం పెట్టి నోరు మెదపని బలిసిన వారికి సంక్షేమ పాతకాలు అందిస్తూ బడుగు వేతనం పొందే శ్రామిక వర్గంకు మొండి చెయ్యి చూపిస్తున్నారని ఆరోపించారు. ఈ బడ్జెట్‌లో విద్యార్థుల మెనూ ఛార్జి పెరుగుతుంది వస్తువు ధరకు అనుగుణంగా రూ.20 లు ఒక విద్యార్థికి అందించి మంచి ఆహారం అందిచడంలో పాలకులు ఆలోచన చెయ్యాలి అని, పెండింగ్‌లో ఉన్న వంట కార్మికులు బిల్స్ వేతనం అందించి అప్పులు ఊబిలో ఉన్న మిడ్డే మిల్ వర్కర్స్‌ను కాపాడి భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ లకు ప్రభుత్వం పెట్టిన పెట్టుబడి డబ్బులు కూడా ఇవ్వకుండా జాప్యం చేస్తూ కులాలపేరుతో విద్యార్థులకు మెనూ ఛార్జిబిల్స్ యస్సి, ఎస్టీ, బీసీ, ఓసీ కులాల వారీగా తిన్న అన్నం కు ప్రభుత్వం నిధులు మంజూరు సమావేశంలో మిడ్డే మిల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు దాసుల పుష్పవతి, ప్రధాన కార్యదర్శి సత్తెనపల్లి విజయలక్ష్మి, ప్రభావతి, మంగ, క్రాంతి, పద్మ, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుడు 'దుర్గాప్రసాద్'కు మెరుగైన వైద్యం అందించాలి

## –సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



కొత్తగూడెంటౌన్, సూర్య (మేజర్‌న్యూస్) విద్యుత్ ప్రమాదంలో గాయపడిన కొత్తగూడెం మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికుడు దుర్గాప్రసాద్‌కు మెరుగైన వైద్యం అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్‌పాషా కోరారు. పట్టణంలోని ఎసిబి నగరులో విధులు నిర్వహిస్తున్న దుర్గాప్రసాద్ విద్యుత్ ప్రమాదం సంభవించి గాయాలపాలు కావడంతో సంబంధిత మున్సిపల్ శాఖకారులు, వైద్యశాఖ అధికారులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. విధినిర్వహణలో ప్రమాదం చోటుచేసుకోవడం దురదుష్టకరమని, జరిగిన సంఘటపై విచారణ జరిపి భాద్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పూర్తిగా కోలుకునేవరకు మున్సిపల్ శాఖ అధికారులు పర్యవేక్షించాలని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన సహకారం అందించాలని కోరారు. కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని కోరారు. దుర్గాప్రసాద్‌ను పరామర్శించినవారిలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు గెద్దాడ నగేష్, నేరెళ్ల రమేష్ తదితరులు వున్నారు.

# కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆధ్వర్యంలో ఘనంగా బోనాలు



లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – శ్రీ మహంకాళి అమ్మవారి ఆషాడ మాస బోనాల జాతర సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న ఆధ్వర్యంలో రెండవ రోజు ఆషాడ బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. గురువారం జరిగిన ఈ వేడుకల్లో దేవిప్రసన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంప్రదాయం, సంస్కృతి మరువకుండా ఉండడానికి ఇలాంటి సంప్రదాయ సిద్ధమైన జాతరను అప్పటికి, ఎప్పటికీ తీపి గుర్తు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక ప్రత్యేకత ఆషాడమాస బోనాల జాతర తొలిఏకాదశి నుంచి విష్ణు భగవానుడు నిద్రించు సమయంలో ఆయన సోదరి సాక్షాత్తు ఆ మహాదేవి లోకాలను పాలిస్తుంది.. కావున ఆ తల్లికి అన్నము అనగా బోనం సమర్పించుకొనుటకు భక్తులు బోనాల జాతరను జరుపుకుంటారని వివరించారు. అంతేకాకుండా స్త్రీని శక్తి స్వరూపిణిగా కొలుచుట మన సంప్రదాయంలో ఒక భాగం కాబట్టి ఈ జాతరకు చాలా విశిష్టత ఉందని తెలిపారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా వైరా ఎమ్మెల్యే రాందాస్ పుట్టినరోజు వేడుకలు



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో వైరా నియోజ కవర్గ శాసన సభ్యు లు రామ దాసు నాయక్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా ఓబీసీ అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, కొత్తగూడెం నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గద్దం రాజశేఖర్, జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు అజ్మీర సురేష్‌నాయక్, కొత్తగూడెం మైనార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ గౌస్, గరీంపేట ఎంపీటీసీ కసనబోయిన భద్రం, వార్డు కౌన్సిలర్ తంగెళ్ళ లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాండ్ల సురేష్, కొత్తగూడెం టౌన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ ఉస్మాన్‌అలీ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైరా ఎమ్మెల్యే పుట్టిన రోజు

### -మండల కేంద్రంలో అన్నదానం,విద్యాలయాల్లో పండ్లు పంపిణీ...





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జూలై 25)వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ పుట్టిన రోజు వేడుకను సింగరేణి మండలంలో ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సింగరేణి బస్టాండ్ సెంటర్‌లో కేక్ కట్ చేసి సింగరేణి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు బాణాసంచా కాలుస్తూ భారీ నిర్వహించారు.కార్యాలయం వద్ద జరిగిన వేడుకలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కస్తూర్బాగాంధీ విద్యాలయంలో విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులను అందజేశారు. మొట్లగూడెం, ఉసిరికాయలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలల్లో కేక్ కట్ చేశారు. విద్యార్థులకు పుస్తకాలు, డిక్షనరీలు, పెన్నులతో పాటు పండ్లు, బిస్కెట్లు అందజేశారు. మొక్కలను నాటారు. కోటమైసమ్మ ఆలయం పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, మాలోత్ శకుంతలకిషోర్, తలారి చంద్రప్రకాశ్, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాఫ్, పెద్దబోయిన ఉమాశంకర్, బానోత్ దేవ్లానాయక్, అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, దేగల ఉపేందర్, సురేందర్ మనియార్, గుగులోత్ భీముడు, మల్లెల నాగేశ్వరరావు, దారావత్ వినోద్, దారావత్ భద్రునాయక్, బోడా సెట్రాం, దాసరి ఐలయ్య, వాంకుడోత్ గోపాల్, కిలారి అప్పారావు, కడియాల సుధాకర్, ఇమ్మడి రమాదేవి, ఆదెర్ల స్రవంతి, షంషుద్దీన్, గౌస్‌పాషా, దూడ అర్జున్, పెంటయ్య, నూనావత్ సాయికుమార్, షఫీ, పచ్చిపాల వెంకట్, బోడ రవి తదితరులు పాల్గొన్నారు.

---

# శ్రీ కోటమైసమ్మ తల్లి జాతర దుకాణాల వేలం..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జూలై 25) మండలంలోని ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో దసరా సందర్భంగా నిర్వహించే జాతర సందర్భంగా దుకాణాల ఏర్పాటుకు గురువారం వేలం పాటలు నిర్వహించారు. అక్టోబర్ 9వతేది నుంచి 20వ తేది వరకు 12 రోజుల పాటు నిర్వహించే ఉత్సవాలలో దుకాణాలు ఏర్పాటుకు దేవదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో వేలం పాటను నిర్వహించారు. దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సమత,ఈవో వేణుగోపాలాచార్యులు సమక్షంలో నిర్వహించిన వేలంలో మిఠాయిలు అమ్ముకొనుటకు రూ.1.42 లక్షలు వేలం పలికింది.గతేడాది కంటే రూ.25 వేలు అదనం వేలం జరిగింది.ఐస్‌క్రీమ్ రూ.30 వేలకు,పుట్నాలు పేలాలు అమ్మకానికి రూ.41 వేలు పలికింది. కొబ్బరికాయలు, పూజాసామాగ్రీ, లడ్డు, పులిహోర, కొబ్బరి చిప్పలు పోగు చేసుకొనుటకు నిర్వహించాల్సిన వేలం పాటలకు వ్యాపారులు ధరావతు సొమ్ము చెల్లింక పోవటంతో వేలం వాయిదా వేశారు. దుకాణాల వేలంలో దేవదాయశాఖ అధికారులు



నిబంధనలు పాటించటం లేదని ఉసిరికాయలపల్లి సర్పంచ్ బానోత్ బన్సీలాల్ ఆరోపించారు. వ్యాపారాలు రింగ్ అవుతున్నారన్నారు. దేవస్థానం జాతర ప్రాంగణానికి హద్దులు నిర్నహించాలని ఆధికారులను కోరారు. దేవస్థానం భూములను అక్రమించుకుంటున్నారని గ్రామస్తులు అధికారులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో దేవదాయ సిబ్బంది మూడ్ మోహన్ చౌహన్, పర్సా సాయి, గణితి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

---

# విశ్వనాధపల్లి పల్లెదావాఖానాకు ఫ్రిడ్జ్ వితరణ...

### -గ్రామ ప్రజల సహకారం అభినందనీయం...

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జూలై 25) మండలంలోని విశ్వనాధపల్లి పల్లె దావాఖానాకు దాతలు గురువారం ఫ్రిడ్జ్ వితరణ చేశారు. విశ్వనాధపల్లికి చెందిన వడ్డె వెంకయ్య%-%తులిశమ్మల జ్ఞాపకార్ధం వారి కుమారుడు,కూతుర్లు కలిసి రూ.12 వేల విలువైన ఫ్రిడ్జ్‌ను మండలవైద్యాధికారి డాక్టర్ బీ.సురేష్‌కు అందజేశారు. పల్లె దావాఖాను కు ఫ్రిడ్జ్ లేక పోవటంతో మందుల నిల్వకు వైద్య సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు.విషయం తెలుసుకున్న దాతలు పల్లెదావఖానాకు ఫ్రిడ్జ్ ను అందజేశారు.ఈసందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ గ్రామస్తులు సాయంతో ప్రజలకు మరింత వైద్య సేవలు అందించటానికి వీలు ఉంటుందన్నారు. విశ్వనాధపల్లి గ్రామస్తుల సహకారం, దాతృత్వం మరవలేనిదన్నారు. వడ్డె వెంకయ్యక-తులిశమ్మల జ్ఞాపకార్ధం స్వచ్ఛంధ కార్యక్రమాలు చేయటం అభినందనీయమన్నారు. ఈకార్య్ర కమంలో సీహెచ్‌వో భద్రయ్య, వైద్యురాలు డాక్టర్ మహేశ్వరి, ఏఎన్‌ఎం అంజలి,ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సొసైటీ



ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, దాతలు వడ్డె చిన్న రామయ్య, వల్లభినేని ప్రభాకర్,దమ్మాలపాటి ప్రభాకర్, ముత్యాల వెంకటప్పారావు, నల్లమోతు వెంకటేశ్వర్లు,వడ్డె పద్మావతి,దమ్మాలపాటి సీతమ్మ, నల్లమోతు లక్ష్మి, ముత్యాల రాజమ్మ,వల్లభినేని హైమావతి తదితరులు పాల్గొన్నారు.

---

## తెలంగాణ సాయుధ పోరాట యోధుడు షేక్ మహమ్మద్‌కు సిపిఎం సంతాపం

### -నివాళులు అర్పించిన సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని, రజాకార్లతో ఎదురొడ్డి పోరాడిన, విప్లవ నిప్పు కనిక షేక్ మహమ్మద్ బుధవారం రాత్రి వారి స్వగృహంలో మరణించారు.మహమ్మద్ మరణ వార్త తెలియగానే సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు గురువారం ఖమ్మం నగరం, దానవాయిగూడెం వద్ద గల మేకల నారాయణనగర్‌లోని వారి స్వగృహంలో ఆయన మృతదేహాన్ని సందర్శించి ఎర్ర జెండా కప్పి ఘనమైన నివాళులర్పించారు. పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ నిర్మాణంలో సుదీర్ఘ కాలం పనిచేశారని, పేద ప్రజల కోసం వ్యవసాయ కూలి పోరాటాలు నిర్వహించిన పోరాటయోధుడని గుర్తు చేశారు. వారి మృతికి జిల్లా కమిటి తరఫున సంతాపం, కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తున్నట్లు తెలిపారు.మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠ్రలావు, పెనుబల్లి మండల కార్యదర్శి గాయం తిరపతి రావు, సిపిఎం మండల నాయకులు గుడిమెట్ల బాబు, కండే సత్యం తదితరులు వున్నారు.

## సహచర అధ్యాపకునికి ఆర్థిక చేయూత

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



సహచర అధ్యాపకునికి ఆర్థిక సహాయం అందించి గొప్ప మనసును చాటుకున్నారు.తెలంగాణా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళా శాల సత్తుపల్లి లో గెస్ట్ ఫాకల్టీ గా పనిచేస్తున్న జి. మోహన్ భార్య గత రెండు సంవత్సరాలగా కాన్సర్ తో భాధపడుతున్నారు. క్యాన్సర్ చికిత్స ఎంతో ఖర్చుతో కూడుకున్నది కాబట్టి ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న సహచర అధ్యాపకులు మోహన్ రావు పరిస్థితి తెలిసినవారిగా ప్రిన్సిపాల్ దేవా జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ స్టాఫ్ సహాయం తో మోహన్ రావు భార్య వైద్య ఖర్చుల నిమిత్తం రూ.50 వేలు నగదు సహాయం అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మోహన్ రావు, వైస్ వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాలు వారు ధన్యవాదములు తెలియచేసారు.

## స్వయం ప్రతిపత్తి పొందిన జెవిఆర్ కళాశాల

### - సంబరాలు జరుపుకున్న విద్యార్థులు అధ్యాపకులు




**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్....**

సత్తుపల్లి జేవియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు, కళా శాల అధ్యాపకులు గురు వారం సంబరాలు జరుపు కున్నారు. సత్తుపల్లి జలగం వెంగళరావు డిగ్రీ కళాశాలకు యూనివర్సిటీ గ్రాండ్ కమిషన్ న్యూఢిల్లీ నుండి స్వయం ప్రతిపత్తి (అటానమస్) హోదా లభించడంతో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ సత్తుపల్లి పట్టణంలో తీన్మార్ వాయిద్యాలతో, బనాశంచా పేలుస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. 1976 లో స్థాపించిన కళాశాలలో అనేక మంది పేద విద్యార్థులకు ఉచిత విద్య, ఉపాధి అవకాశాలు కల్పించిందని జేవియర్ కళాశాలలో పట్టభద్రులైన అనేకమంది ఉన్నత ఉద్యోగాలు,ఉన్నత పదవులు సాధించారని స్థానాలకు చేరుకున్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే విజయ్ కుమార్ తెలిపారు.

## మాటూరుపేట గవర్నమెంట్ హాస్పిటల్ నందు గర్భిణీ స్త్రీలకు అవగాహన సదస్సు



సూర్య మేజర్ న్యూస్

గర్భిణీ స్త్రీలు నెల నెల ఆరోగ్య పరీక్షలు చేయించుకోవలెను. వైద్యాధికారి డాక్టర్ హెచ్ వీరబాబు నార్మల్ డెలివరీ అవ్వడం కోసం చిన్న చిన్న ఎక్సర్సైజులు, ఆకు కూరల ప్రాధాన్యత, అనీమియా, హిమోగ్లోబిన్ ప్రాధాన్యత పోషకాహారం పై ఆరోగ్య అవగాహన కల్పించడం జరిగింది. మాటూరుపేట స్టాఫ్ నర్సింగ్ ఆఫీసర్ రజిత, మహిళా సూపర్వైజర్ మరియరాణి, మహిళా ఆరోగ్య కార్యకర్త తిరుపతమ్మ, ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్‌లో అందరం పోటం ఆగటం కొత్త కళ సంతరించేలా గోడలపై పల్లె చిత్రాలు వేయాలి

### – జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం కలెక్టరేట్ లో కొత్తకళ సంతరించుకునే విధంగా ఆవరణలోని గోడలపై పల్లె వాతావరణం ప్రతిబింబించేలా చిత్రాలు వేయించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ నిర్ణయంతో కళాకారులు పనిలో నిమగ్నమైన్నారు. కళాకారులు వేస్తున్న చిత్రాలను గురువారం కలెక్టర్ పరిశీలించి, పలు సూచనలు చేశారు.

## ఇండ్లు నిర్మించుకొనుటకు అనుమతి ఇవ్వండి

### –న్యాయం చేయాలని కలెక్టర్ కి వినతి



ఖమ్మం సూర్య(మేజర్ న్యూస్)..

ఖానపురం హవెలి ప్రాంతంలో గల స్వాతంత్ర్య సమరియోధుల ప్లాట్లకు మౌలిక వసతులతో పాటు ఇళ్ళు నిర్మించుకొనుటకు అనుమతి ఇప్పించగలరని ప్లాట్స్ బాధితులు గురువారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను కలిసి వినతి పత్రం అందించారు.ఖానపురం హావేలి వై ఎస్ ఆర్ కాలనీ సమీపంలో గల సర్వే నె%శీ%బర్ 37 లోని భూమిని స్వాతంత్ర సమరయోధులకు ఒక్కొక్కరికి 144 గజాల చొప్పున ఇండ్ల స్థలాలుగ మంజూరు చేసిన వాటిని 2005 లో అప్పటి ప్రభుత్వం వారికి ఇచ్చియున్నారు.అట్టి ప్లాట్లను వారి అవసరం నిమిత్తం విక్రయుంచిన వాటిని మేము సుమారు 10,15 సమత్సరాలు క్రితం కొనుగోలు చేసుకుకొని వాటిలో కొంతమంది చిన్న చిన్న గదులను,మరికొంతమంది ఆర్ సి సి ఇండ్లు నిర్మించుకున్నారు. వాటిని ఇటీవల అధికారులు చిన్న గదులను తొలిగించారు.నిరుపేద,మధ్యతరగతి కి చెందిన మేము ఎంతో కష్టపడి సంపాదించిన డబ్బుతో కొనుగోలు చేసినామే తప్ప ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించడం కానీ,ఎవరిదైన కబ్జా చేయటం చేయలేదు,మా అవసరం నిమిత్తం ఇండ్లు నిర్మించుకొనుటకు వాటిని కొనుగోలు చేసాము.కావున అట్టి స్థలాలకు విద్యుత్ సౌకర్యం కలిపిస్తూ ఇండ్ల నిర్మాణానికి అనుమతి ఇప్పించగలరని కోరుతూ కలెక్టర్ కి వినతి పత్రం అందించిన వారిలో ఉపేందరమ్మ,శ్రీమహాలక్ష్మి,రాజు,దనమ్మ, పగడాల.మధు,రమేష్,చెంద్రశేఖర్,చింతల.నారాయణ,పాపినేని.కృష్ణ,ప్రకాష్,చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## పలు గ్రామాల్లో రుణమాఫీ పొందిన రైతుల అభిప్రాయ సేకరణ

### –పొలాలను సందర్శించి రైతులకు సలహాలు సూచనలు చేసిన –జిల్లా వ్యవసాయ అధికారి ఎం.విజయనిర్మల

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండల కేంద్రంలోని ఎస్బిఐ,యూనియన్ బ్యాంకు,డిసిసిబి బ్యాంకు, ఏపీజీవీబీ నేలకొండపల్లి బ్యాంకులో రుణం పొందిన రైతులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్న జిల్లా వ్యవసాయ అధికారి.ఎం. విజయనిర్మల.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రైతులు మరలా కొత్త రుణాలు తీసుకోవాలని సూచించారు.రుణం మాఫీ అయినందుకు రైతులు చాలా సంతోషంగా ఉన్నట్లు తెలిపారు.ప్రస్తుతం లక్షలోపు రుణమాఫీ అయినట్లు వెల్లడించారు. రెండు లక్షలు ఉన్న వారి రుణం మాఫీ అవుతుందని తెలిపారు. బ్యాంకు అధికారులు రైతులకు కొత్త లోన్లు ఇవ్వాలని సూచించారు.12.12. 2018 నుండి 9.12.2023 తేదీ వరకు రుణం తీసుకున్న రైతులకు మాఫీ ప్రభుత్వం చేశారని తెలిపారు. ఆరెగూడెం గ్రామంలో క్రాఫ్ బుకింగ్ వెరిఫికేషన్ లో భాగంగా రైతుల పొలాలను సందర్శించినట్లు తెలిపారు. రైతులకు కలుపు నివారణ చేసుకోవాలని సూచించారు. 30 రోజుల తర్వాత యూరియా, మూడవ సారి యూరియా,ఫొటోస్ వేసుకోవాలని సమగ్ర ఎరువులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి.డి. అరుణ కుమారి,ఏఈవోలు దుర్గ భవాని,ఎం.రామకృష్ణ పాల్గొన్నారు.





## అర్హులైన రైతులందరికీ రుణమాఫీ ఫలాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

### –జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
ప్రభుత్వం రుణమాఫీ చేసిన అర్హులైన రైతులందరికీ వాటి ఫలాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, రైతుల రుణాల రెన్యువల్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ రఘునాథపాలెం, వి. వెంకటాయపాలెంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తనిఖీ చేశారు. ప్రభుత్వం రుణమాఫీ చేసిన రైతుల రుణాల రెన్యువల్ ప్రక్రియను పరిశీలించారు. రుణమాఫీ రికార్డులను తనిఖీ చేసిన కలెక్టర్ రుణమాఫీ జరిగిన రైతులందరి రుణాలు త్వరితగతిన రెన్యూవల్ చేయాలని, రుణ మాఫీ ఫలాలు సంబంధిత రైతులకు అందేలా చూడాలని అన్నారు. పిఏసీఎస్ పూలింగ్ ఖాతాకు చేరిన మొత్తం సంబంధిత రైతు ఖాతాకు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. 2018 సంవత్సరం కట్ ఆఫ్ గా, 2023 వరకు అవుట్ స్టాండింగ్ లోన్లు పరిగణలోకి తీసుకోవాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామాల్లో పర్యటించి రైతులతో ఇంటరాక్ట్ అవ్వాలని, ఎంతమందికి మొదటి విడతలో రుణమాఫీ అయింది, ఎంతమంది డబ్బులు తీసుకున్నది, రానివారికి కారణం వివరించి అవగాహన కల్పించాలన్నారు. మొదటి విడతగా లక్ష రూపాయల వరకు రుణమాఫీ జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలో 57857 మందికి మొదటి విడతలో రుణమాఫీ కాగా, ఇప్పటికి 51000 మందికి జమ అయినట్లు, మిగతా వారికి వివిధ కారణాల వల్ల జమకాలేదని, కారణాలు సరిచేసి, వారి ఖాతాల్లో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు, రఘునాథపాలెం మండల వ్యవసాయ అధికారి భాస్కర రావు, డిసిసిబి బ్యాంక్ మేనేజర్ తిరుపతి రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలను బలోపేతం చేయండి



మధిర సూర్య రూరల్...

వెలుగు మండల మహిళా సమాఖ్య కార్యాలయం నందు ఏపిఎం రాంబాబు బీరవల్లి అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో ఖమ్మం జిల్లా అదనపు డి ఆర్ డి ఓ నూరుద్దీన్ సిబ్బంది పనితీరుని సమీక్షించారు. మధిర నియోజకవర్గంలో త్వరలో ఏర్పాటు చేయబోయే ఇందిరా డైరీ పథకం గురించి చర్చించారు. మధిర మండలం నందు గల పాలు ఉత్పత్తిదారులతో సమావేశాలు ఏర్పాటు చేసి ఇందిరా డైరీ లో సభ్యులుగా చేరిన రైతులకు అవగాహన కల్పించాల్సిందిగా కోరారు. అదేవిధంగా ఎస్ హెచ్ జి, మహిళలకు కొత్త వ్యాపారాల్లో మెళకువలు నేర్పించాలని ప్రతి గ్రామంలో విధిగా సమావేశాలు నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో ఏడి (ఏ హెచ్) పండరీబాబు, డిపిఎం, శ్రీనివాస్, ఏపిఎం లక్షణరావు, ఎమ్మెస్ అధ్యక్షురాలు, సీసీలు , వివో ఏ, లు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన కార్యదర్శులు సూపర్డెంట్ టైపిస్ట్ పి ఆర్ ఏలకు ఆత్మీయ వీడ్కోలు

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్:-**

మండల కేంద్రంలో కూసుమంచి మండల ఎంపీడీవో ఆఫీస్ లో గురువారం బదిలీపై వెళుతున్న ఉద్యోగుల ఆత్మీయ వీడుకోలు సభ నిర్వహించడం జరిగింది. కూసుమంచి మండలంలోని ఇటీవల కాలంలో 13 మంది వివిధ గ్రామ పంచాయతీ కార్యదర్శులు సూపర్డెంట్ టైపిస్ట్ పి ఆర్ ఏ బదిలీలు గాక వారిని ఈరోజు గ్రామపం చాయతీ కార్యదర్శులు ఎంపీడీవో సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలుకుతూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎంపీపీ బానోతు శ్రీనివాస్ నాయక్, ఎండిఓ ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఎంపీ ఓ రామచ ంద్రరావు, మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు ఎక్కడ పని చేసినా సేవా దృక్పథంతో పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని మనం పని చేసే ప్రాంతాన్ని సొంత ప్రాంతంగా భావించి ప్రజలకు



అందుబాటులో ఉంటూ సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల్లో చెందిన పంచాయతీ కార్యదర్శులు ఎండిఓ సిబ్బంది ఈజీఎస్ సిబ్బంది మాజీ సర్పంచ్ చాట్ల పరశురాం తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్)**

మండలంలో వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,నాయకులు ఘనంగా నిర్వ హించారు.మండల కేంద్రమైన ఏన్కూరులో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్ ఆధ్వర్యంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ జన్మదిన వేడుక ల సందర్భంగా ప్రధాన సెంటర్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాలోతు రాందాస్ నాయక్ కు ఫోన్లో శుభా కాం క్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు..బ్రెడ్లు.. పాలు అందజేశారు.. మండలం లోని రేపల్లెవాడ గ్రామంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జన్మదిన వేడుకల సందర్భంగా రేపల్లెవాడ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రాథ మిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుగ్గు లోతు లచ్చిరామ్ నాయక్,వై స్ ఎంపీపీ పాశం శ్రీనివాసరావు,మేడ ధర్మారావు,ఉప్పెర్ల ఆనంద ప్రసాద్,వాసిరెడ్డి నాగేశ్వరరావు,గుగ్గులోతు శోభన్ నాయక్,న ల్లమల శివకుమార్,స్వర్ణ ప్రళహదరావు,శెట్టిపల్లి నరేష్, మాదినేని



లెనిన్,భూక్యాలాలు నాయక్,చందమామ నరసింహారావు,గిద్దగిరి సత్య నారాయణ,కనిశెట్టి వెంకన్న, గుర్రం రవి,పఠాన్ మజీద్ ఖాన్,ఈ ఊరి సైదులు,ఆది నరసింహారావు,కట్టా సత్యనా రాయణ,భూపతి వెంకటేష్ పూర్ణ కంటి మైసవరావు,గోళ్ళ చిన్న స్వామి,శివ శంకర్ వరప్రసాద్, శ్రీనివాస్,నరసింహారావు, యూత్ కాంగ్రెస్ నాయకులు నిమ్మల నాగేశ్వరరావు, నిమ్మల నరేందర్, భానోత్ తేజ, మాలోత్ భూపతి, ఇమ్మడి భాస్కర్ తదితరులు పా ల్గొన్నారు.

# బదిలీపైవెళ్తున్నఉపాధ్యాయులను సన్మానిస్తున్న

## - :ఎంపిటిసి కాటంరాజు

**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**



నిరంతరం పాఠశాల గురించి, విద్యార్థుల అభ్యున్నతి గురించి పాటుపడి, గ్రామస్థుల మన్న నలు పొందిన ఉపాధ్యా యులు దొడ్డా వరప్రసాద్, షేక్ మహ బూబ్ అలీ లు ఇటీవల పదోన్నతి పొంది వేరే పాఠశాల లకు వెళ్ళడం అభినందనీయం అని తాటిపుడి గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యులు కాటంరాజు పేర్కొన్నారు. పాఠ శాలలో పని చేసిన ఆరు సంవత్సరాల కాలంలో పాఠశాలలోని విద్యార్థులకు నవోదయ, గురుకుల పాఠశాలల ప్రవేశపరీక్ష'కు కోచింగ్ ఇచ్చి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం లో విద్యార్థులను నిలిపి, పాఠశాలకు ఎనలేని సేవలు అందించారని, వారు పదోన్నతిపై వెళ్ళిన పాఠశాలలో కూడా ఇలాగే పని చేసి ఆ గ్రామస్థుల మన్ననలు పొందాలని కూడా వారు ఆకాంక్షించారు.వరప్రసాద్ సార్, మహబూబ్ అలీ గార్లు విద్యను అందించుటంలోనే కాకుండా, విద్యార్థులకు అనేక రకాలు ఆర్థిక సహాయాన్ని అందించారని, గ్రామస్థుల మనసులలో నిలిచిపోయారవి, అందుకు గ్రామస్థులు ఈ సన్మాన కార్యక్రమానికి



హాజరు. కావడమే నిదర్శనమని గ్రామస్థులు తాతా నిర్మల పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ బట్టా భద్రయ్య ఉపాధ్యాయులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొని ఉపాధ్యాయులను పూలదండలు, శాలువలతో సత్కరించారు.ప్రధానోపాధ్యాయులు చింతనిప్పు విజయకుమారి ఉపాధ్యాయుల సేవలు గ్రామస్తులు ఎన్నటికి మరవలేరని అన్నారు తమకు ఈ గ్రామంలో ఉపాధ్యాయులుగా చక్కని గౌరవం అభించినదని, విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడే సందర్భం లో గ్రామ పెద్దలు, గ్రామస్తులు, విద్యార్థుల తల్లి దండ్రులు అత్యంత సహకారాన్ని అందించారని సన్మాన గ్రహీతలు దొడ్డా వర ప్రసాద్, మహబూబ్ అలీలు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న ఉపాధ్యా యులు పి.రవి, రహీం, టి.రవి, రూప వేడి పాఠశాల మాజీ విద్యాకమిటి ఛైర్మన్ అను మోలు లక్ష్మి, గ్రామస్థులు సన్మాన గ్రహీతలను అభినందించారు.

# వైరాలో దొంగల బీభత్సం

**వైరా.సూర్యమేజర్ న్యూస్ః-**






ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ మూడో వార్డు సంత బజారులో రంగా సత్యనారాయణ నివా సంలో ఇంటి తాళాలు పగలగొట్టి దొంగలు చోరీకి పాల్పడ్డారు సత్యనారాయణ కుటుంబ సభ్యులు ఇంటికి తాళాలు వేసి హైదరాబాద్ కుమార్తె ఇంటికి వెళ్లడంతో గత అర్ధరాత్రి సమయంలో దొంగలు చోరీకి పాల్పడ్డారు ఇంట్లో బీరువా తాలాలు పగలగొట్టి బీరువాలో ఉన్న సుమారు 20 లక్షల రూపాయల విలువైన 20 కేజీల వెండి సామాగ్రి వస్తువులను దొంగలు ఎత్తుకెళ్లారు ఉదయం ఇంటి పక్కన ఉన్న స్థానికులు ఇంటి వెనక తలుపులు తెరిచి ఉండటం చూసి సత్యనారాయణ కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు వైరాకు చేరుకున్న సత్యనారాయణ వైరా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు వేలిముద్ర నిపుణులతో పంచనామా నిర్వహించారు.

# ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు మేలు చేసే బడ్జెట్ ప్రవేశపెట్టిన ప్రభుత్వానికి అభినందనలు

## -పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు -బజ్జూరి వెంకటరెడ్డి



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్**ప్రభుప్రజాదారణ తెలంగాణ ప్రభుత్వం అద్భుతమైన ప్రజాపరిపాలన పరమైన బడ్జెట్ ను ప్రవేశపెట్టారని, ఈ బడ్జెట్ పట్ల ప్రజలందరు హర్షం వ్యక్తం చేస్తున్నారని పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు బజ్జూరి వెంకటరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గురువారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ప్రభుత్వానకిధన్యవాదాలు, అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వాలు ప్రజా సంక్షేమం కాకుండా కాంట్రాక్టర్లకు మేలు చేసే విధానపరమైన బడ్జెట్ ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల బడ్జెట్ ను ప్రవేశపెట్టారని తెలిపారు. నిత్యం ప్రజల కోసం, ప్రజా సంక్షేమం కోసం పాటు పడేది ఇందిరమ్మ ప్రభుత్వమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు హామీలను కచ్చితంగా అమలు చేసే లక్ష్యంగా, అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా రాష్ట్ర మొదటి బడ్జెట్ ను సీఎం రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి బట్టి రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పోగులేటి శీనన్న కు ధన్యవాదాలు చెప్పారు.

# గుర్తు తెలియని మృత దేహం లభ్యం.. పూర్తిగా పాడైపోయిన శారీరం..

**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )**



మండల పరిధిలోని గున్నేపల్లి గ్రామ శివారులో ఉన్న వెదురు తోటలో పూర్తిగా కుళ్లిపోయిన గుర్తుతెలియని మృతదేహం గురువారం లభ్యమైంది ఈ సంఘటన సంబంధించి స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలియజేస్తూ గున్నేపల్లి గ్రామస్తులు కొంతమంది పుట్టగొడుగుల సేకరించే క్రమంలో అటవీ ప్రాంతానికి వెళ్ళగా దుర్వాసన రావడంతో పూర్తిగా పాడైపోయిన మృతదేహన్ని కనుగొని స్థానికులు సమాచారం ఇచ్చారని తెలిపారు ఈ దిశలోనే సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అశ్వరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసును నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# అయ్యా మున్సిపల్ చైర్మన్, కమిషనర్ గార్లు...

**– పాత బస్టాండ్ పబ్లిక్ టాయిలెట్లను ఉపయోగం లోకి తీసుకురండి**

**–7 వార్డు కౌన్సిలర్ సామల మాధవి రవితేజ**



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–**

అయ్యా చైర్మన్ గారు... కమిషనర్ గారు... ఏడో వార్డులో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించండి అని ఏడో వార్డు కౌన్సిలర్ సామల మాధవి రవితేజ కోరారు. ఇల్లందు పాత బస్టాండ్ లోని పబ్లిక్ టాయిలెట్స్ ప్రజల అవసరాలకు ఉపయోగంలోకి తీసుకురావాలని ఆమె ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కమిషనర్ యాదగిరిలను కోరారు. సుమారు రూ 7 లక్షలతో నిర్మించిన పబ్లిక్ టాయిలెట్లు సంవత్సరాలుగా మూలపడి ఉన్నాయని నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో నిర్మించిన టాయిలెట్లు ఉపయోగంలో లేకపోవడం వలన గృహిణులు పాదాచార్లు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆమె అన్నారు. నాలుగో వార్డు, ఏడవ వార్డుకు సంబంధించిన ఈ పబ్లిక్ టాయిలెట్లు ఉపయోగంలో ఉన్నాయా లేవా అని చూసే పరిస్థితి కూడా పాలకవర్గాలకు లేదని ఆమె విమర్శించారు. గతంలో కలెక్టర్ వచ్చినప్పుడు హడావుడిగా నిర్మించారని, ఆ తర్వాత పట్టించుకోలేదని ఇలాగే కొనసాగితే పబ్లిక్ టాయిలెట్లు శిధిలవస్తులకు చేరుకునే అవకాశం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రజాధనం రూ 7 లక్షలతొ నిర్మించి వాటి ఆలనపాలన చూడకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా బోర్డును రాయించి మనిషిని పెట్టి ఉపయోగం లోకి తీసుకురావాలని ఆమె కోరారు. ఏడవ వార్డు చెత్తాచెదారలతో నిండిపోయిందని బాక్సు డ్రైన్ కాలువలు తీయకపోవడంతో దుర్గంధం వెదజల్లుతోందన్నారు. ఏడవవార్డుకు ఇంతవరకు మున్సిపల్ నుండి ఒక రూపాయి కూడా నిధులు రాలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో డ్రైన్లకు సంబంధించి ఏడో వార్డుకు నలభై మూడు లక్షలు నిధులు మంజూరు కాగా చైర్మన్ విజ్ఞప్తి మేరకు ఏడవ వార్డుకు వచ్చిన నిధులను ప్రధాన రహదారి కాలువలపై పై కప్పు కోసం ఇచ్చామని ఆమె అన్నారు. అయినప్పటికీ ఈ వార్డుకు ఇప్పటివరకు కూడా ఇప్పటివరకు నిధులు మంజూరు చేయకుండా కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారని ఆమె విమర్శించారు. ఈ వార్డులో 2023 సంవత్సరంలో ఎండాకాలంలో డ్రైన్లలో పేరుకుపోయిన శిల్టును (పుడికలు) తీశారని ఈ సంవత్సరం కాలువలలోని సిల్ట్ ను తీయలేదని, చెట్లు పెరిగిపోయాయని కరెంటు పోల్స్ ప్రక్కన చెట్లు ఏపుగా ఎదగడంతో విద్యుత్ ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. ఈ వార్డులో దోమలు పెరిగిపోయి మలేరియా డెంగు దోమ కాటు వల్ల ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందన్నారు.

# పహానిలపై రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేయండి

**– డిసిసిబి చైర్మన్ వెంకటేశ్వరరావుకి సొసైటీ చైర్మన్లు వినతిపత్రం**

**చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్) –**



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు రుణమాఫీని ఎలాంటి షరతులు లేకుండా అందరికీ వర్తింపజేయాలని గుంపెన, గానుగుపాడు, సహకార సంఘాల చైర్మన్లు బోయినపల్లి సుధాకర్, చెవుల చందర్ రావు, లు డిసిసిబి బ్యాంక్ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. గురువారం చంద్రుగొండలోని డిసిసిబి బ్యాంకును జిల్లా చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా గుంపెన, గానుగపాడు సహకార సంఘాల చైర్మన్ కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, మండలాలు ఏజెన్సీ కావడంతో ఎన్నో ఏళ్లుగా రైతులందరికీ పట్టాదార్ పాస్ పుస్తకాలు లేనందున పహానిలనీ బ్యాంకులో పెట్టి పంట రుణాలు తీసుకున్నారని, కానీ నేడు తెలంగాణ ప్రభుత్వం పంట రుణాలు మాఫీ చేసే క్రమంలో షరతులతో కూడిన రుణమాఫీ చేస్తున్నారని, దీంతో చాలామంది రైతులు రుణమాఫీ కాక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కావున రుణమాఫీకి ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ అందరికీ మాఫీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, గుంపెన సొసైటీ మాజీ చైర్మన్ మేడా మోహన్ రావు, ఎంపీటీసీ దారా వెంకటేశ్వరరావు, రాములు, బ్యాంకు మేనేజర్ జి ప్రసన్న, ఫీల్డ్ ఆఫీసర్ పూర్ణ, సీఈఓ లంక నరసింహారావు, బ్యాంకు సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు దాతల సహకారం ఎల్లప్పుడూ ఉండాలి

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**



ప్రభుత్వ పాఠశాలలకు దాతల సహకారం ఎల్లప్పుడూ ఉండాలని టేకులపల్లి మండలం బొమ్మనపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం మంగీలాల్ అభిప్రాయపడ్డారు. గురువారం బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు కొత్తగూడానికి చెందిన ఆర్కే ట్రేడర్స్ అధినేత హన్స్ రాజ్ జకోటియా డబుల్ గ్యాస్ స్టవ్, సిలిండర్, మినీ మినరల్ వాటర్ సెట్ ను వితరణగా అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బొమ్మనపల్లి స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం మంగీలాల్ మాట్లాడారు. మారుమూల ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతుల కల్పన కోసం దాతలు ముందుకు వచ్చి తమ తోడ్పాటు అందించాలని కోరారు. బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు కొత్తగూడెం కు చెందిన వ్యాపారి ఆర్కే ట్రేడర్స్ అధినేత హన్స్ రాజ్ జకోటియా దాతృత్వాన్ని ప్రదర్శించడం ప్రశంసనీయమన్నారు. ప్రతీ వ్యాపారి ఆయన ను ఆదర్శంగా తీసుకోవాలనీ కోరారు. హెచ్ఎం, ఎం. జ్యోతిరాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల స్థలదాత దోర్నాల మోహన్ రావు, అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు భవాని, వివేకానంద యూత్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు లగడపాటి రమేష్, కొత్తగూడెం డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, వాసవి క్లబ్ రాష్ట్ర ప్రతినిధి పల్లపోతు సాయి బాబా, అనిల్,వ్యాపారవేత్త కోడూరి రమేష్, ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్ రాష్ట్ర కోఆర్డినేటర్ మహమ్మద్ ఖాసిం, ఎస్. జీ. ఎఫ్.భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, జర్నలిస్ట్ బుర్రా శ్రీనివాసరావు, వివేకానంద యూత్ సభ్యులు వీరాచారి,ప్రవీణ్,నరేష్, టీచర్ పద్మ, ఐఆర్పీ టీచర్ నీరజ, సీఆర్పీ అబ్బయ్య,అంగన్వాడీ టీచర్స్ విజయలక్ష్మి, విజయ, వాలంటీర్ శారద,వివో రోజా,విద్యార్థుల తల్లిదండ్రులు నవగన్య, నవ్యశ్రీ,, సారిక,నారందాసు సతీష్, ఎండీమ్ వర్కర్ బంద సరోజ, మేకల పార్వతిదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందులో ఘనంగా ఆషాఢ, శ్రావణమాస బోనాల పండుగ

**– ముఖ్యఅతిథిగా హాజరైన మడత వెంకట్ గౌడ్**

**– అమ్మ వారితో పాటు నృత్యం చేసిన మడత**

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–**



స్థానిక ఆర్ అండ్ ఆర్ కాలనీ 13వ వార్డు నివాసి, సమ్మక్క–సారలమ్మ భక్తుడైన శివశక్తి సారయ్య (సారిక) ఆధ్వర్యంలో బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ హాజరై అమ్మ వారితో పాటు నిత్యం చేయడం పలువు పలువుని ఆకట్టుకుంది. పోతరాజుల ఆటపాటలతో 13 వ వార్డు నుంచి బయలుదేరీ పట్టణ పురవీధుల గుండా అమ్మవారి ఆలయానికి చేరుకుంది. ఈ వేడుకల్లో ఎక్కువ మంది మహిళలు, శివశక్తులు పాల్గొని వీధుల్లో నృత్య ప్రదర్శనలు చేశారు. శివశక్తులతో పాటు అమ్మవారి ఆలయానికి వెళ్ళిన మహిళలు తమ చెల్లించుకున్నారు. ఈ బోనాల వేడుకలు చూడడానికి పట్టణంలోని భక్త జనులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# డిసిసిబి చైర్మన్ దొండపాటిని సన్మానించిన కొత్వాల



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)**

ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డిసిసిబి) చైర్మన్ దొండపాటి వెంకటేశ్వ రరావు ను ఉమ్మడి ఖమ్మం జిల్లా మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్ ) చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు తోపాటు పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ పాలకవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు. గురువారం పాల్వంచ డిసిసిబి బ్యాంకు సందర్శనకు వచ్చిన చైర్మన్ ను కొత్వాల శాలువా, బొకే లతో సత్కరించారు. ఈ సందర్భంగా కొత్వాల రైతు రుణమాఫీ పై చైర్మన్ తో చర్చించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంకు మేనేజర్ ఏ స్వప్న, సూపర్ వైజర్ వి సురేష్, సొసైటీ సభ్యులు బుడగం రామ్ మోహన్ రావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, యర్రం శెట్టి మధుసూదన్ రావు, సిఈఓ జి.లక్ష్మి నారాయణ, పాల్గొన్నారు.

# బ్యాంక్ డిపాజిట్లు పెంచాలి...

**–డిసిసిబి బ్యాంకును సందర్శించిన జిల్లా చైర్మన్..**

**అన్నపురెడ్డిపల్లి, సూర్య(మేజర్‌న్యూస్)–**



జిల్లా కేంద్ర సహకార బ్యాంక్‌లో డిపాజిట్లు పెంచే విధంగా కార్యచరణ రూపొందించుకోవాలని జిల్లా చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలో ఉన్న డిసిసిబి బ్యాంకును గురువారం జిల్లా చైర్మన్ సందర్శించారు. బ్యాంక్ మేనేజర్ కే మమతాతో బ్రాంచ్ లావాదేవీలు, రుణాలను అడిగి తెలుసుకున్నారు. గుంపెన సొసైటీ అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు సొసైటీలో 2153 మంది వ్యవసాయ రుణాలు తీసుకున్నారని వారిలో లక్షలోపు 1781 మంది ఉన్నారని వారిలో 334 మందికి రూ 1 కోటి 30 లక్షల 58 వేలు మాఫీ వచ్చిందన్నారు. 1438 మంది రైతులకు రుణమాఫీ రాలేదని, రైతులకు సగానికి పైగా పట్టా పాస్ పుస్తకాలు లెవ్వని ఎక్కువమంది సన్న చిన్నకారు రైతులేనని, పహాని ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింపజేసేయాల ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. బ్యాంకులో ముద్ర, వ్యవసాయ రుణాలు ఇవ్వాలని గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులతో చర్చించి బ్యాంకులో రుణాలు పెంచుతామని, బ్యాంక్ అభివృద్ధి చెందాలంటే డిపాజిట్లు ముఖ్యమని ప్రతి ఒక్కరూ బ్యాంకులో డిపాజిట్లు పెంచడానికి సహకరించాలని కోరారు. అనంతరం డిసిసిబి బ్యాంక్ సిబ్బంది చైర్మన్ ను సేల్వా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది సాయి, స్వరూప, జ్యోతి, గ్రామస్తులు భారత రాంబాబు, చల్ల పుల్లయ్య, తదితరులు ఉన్నారు.

## డిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావుని సన్మానించిన మండే



**చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)**
జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లిమిటెడ్ ఖమ్మం చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు కొత్తగూడెం బ్రాంచి రుణమాఫీ పథకమునకు సంబంధించి గురువారం పరిశీలించారు. ముదుగా డిసిసిబి ఖమ్మం చైర్మన్‌గా మొదటిసారిగా కొత్తగూడెంనకు వచ్చిన సందర్భంగా ఘనంగా శాలువాతో సన్మానించినారు. ఈ సందర్భంగా కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీరహనుమంతరావు వారిని కలిసి కొత్తగూడెం సొసైటీలో రుణం తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే రుణమాఫీ అయిన రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని అందచేయాలని కొత్తగూడెం సొసైటి చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసీబీ బ్రాంచ్ మేనేజర్ కొత్తగూడెం మేనేజర్ ఈ.శాంతిరాగమయి, బ్రాంచి సూపర్వైజర్ విక్రమ్ బాబు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈతవాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలి



**చర్ల, సూర్య (మేజర్‌న్యూస్) -**
ఈతవాగు పై హై లెవెల్ వంతెనను నిర్మించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ డిమాండ్ చేశారు. జిల్లా చర్ల మండలంలో వరద బాధితులకు ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలను పరిశీలించడానికి వచ్చిన భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ముసలి సతీష్ మాట్లాడుతూ ప్రతీ ఏటా వర్షాకాలంలో ఈతవాగు లో లెవెల్ బ్రిడ్జిపై వరద నీరు ప్రవహించడం వల్ల ఐదు గ్రామపంచాయతీలకు రాకపోకలు నిలిచిపోతున్నాయని, ఈ కారణం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపాటి వర్షం వచ్చినా బ్రిడ్జిపై నీరు ప్రవహించడం వల్ల పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించినా ఈ సమస్యను పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. లింగాపురం గ్రామపంచాయతీ పరిధిలో ఈతవాగుపై హై లెవెల్ వంతెన నిర్మాణానికి నిధులు కేటాయించి నిర్మాణ పనులను మొదలుపెట్టాలని కోరారు.

## 25రోజుకు చేరిన ఉపాధ్యాయుడు పాషా దీక్ష.



**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -**
ఓల్డ్ పెన్షన్ స్కీం అమలు అలాగే ఎస్టీటిలకు ఎమ్మెల్సి ఎన్నికలలో ఓటు హక్కు కలిపించాలని కోరుతూ మండల పరిధి లోని జాగారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ మహమూద్ పాషా చేపట్టిన 108 రోజుల పలహార దీక్ష 25 రోజుకు చేరుకుంది. ఈమేరకు జూలై 1వ తేదీన ప్రారంభమైన ఈ దీక్ష జూలై 26 తేదీ నుంచి ఆగస్టు 19వ తేదీ వరకు దీక్ష రెండో దశలోకి చేరుతుందని పాషా తెలిపారు. మొదటి 25 రోజులు ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం, సాయంత్రం ఫలాహారంతో ముగిసిందని ,రెండవదశలో 25 రోజులు ఉదయం ఫలహారం, మధ్యాహ్నం భోజనం సాయంత్రం ఫలాహారంతో ముగుస్తుందని వారు తెలిపారు. దీక్షకు అన్ని వర్గాల మద్దతు లభిస్తుందని 108 రోజులు పూర్తయ్యే లోపల సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# మైనారిటీలను విస్మరించిన రాష్ట్ర బడ్జెట్

**-మైనార్టీలకు డిగ్రీ కళాశాలు, స్టడీ సర్కిల్ జాడేది..?**
**-మైనారిటీ డిక్లరేషన్ ను సైతం విస్మరించడం బాధాకరం**
**-మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా ధ్వజం**



**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)-**
రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి గురువారం ప్రవేశపెట్టిన బడ్జెట్లో మైనారిటీలకు కేవలంరూ.3003 కోట్లను కేటాయించి మైనారిటీలకు నిరాశకు గురి చేశారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అధ్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా ఆవేదన వ్యక్తం చేశారు.ఎస్సీ, ఎస్టీల కన్న మైనారిటీలు నేటి సమాజంలో దీనస్థితిలో ఉన్నారని పలు కమిటీలు నివేదికల్లో పేర్కొనప్పటికి, గురువారం అసెంబ్లీ లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో అందుకు భిన్నంగా కేటాయింపులు చేశారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు గురుకుల డిగ్రీ కళాశాలలు ఉండగా.. మైనారిటీలకు మాత్రం ఒక్క డిగ్రీ కళాశాల కానీ ఒక్క స్టడీ సర్కిల్ కానీ లేదని, మైనారిటీ డిక్లరేషన్ ను విస్మరించారని, ప్రభుత్వం మైనారిటీ ప్రజలపై సవతితల్లి ప్రేమ చూపిస్తోందని మండిపడ్డారు. ఈ యేడాది ఫిబ్రవరిలో జరిగిన ఓటాన్ బడ్జెట్ లో రూ 2262 కోట్లు కెటాయించారని, రాష్ట్రంలో మైనారిటీ మంత్రిని నియమించని కారణంగా బడ్జెట్ రూపకల్పనలో మైనారిటీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మైనార్టీలకు అభివృధి జరుగుతుందని ఆశించి కాంగ్రెస్ పార్టీకి గెలిపించుకున్నారని అందుకు భిన్నంగా బడ్జెట్లో మైనార్టీలకు అన్యాయం జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మైనార్టీలకు బడ్జెట్లో జరిగిన అన్యాయం పట్ల పునరాలోచన చేసి మైనారిటీల సంక్షేమం కోసం పాటు పడాలని కోరారు.

# లోతట్టు గ్రామాలలో పర్యటించిన ఆర్డీవో





**చర్ల, సూర్య (మేజర్ న్యూస్) -**
గోదావరి వరదలు అంతకంతకు పెరుగుతున్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అధికారుల సూచనలను పాటించి పునరా వాస కేంద్రాలకు వెళ్లాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు అన్నారు. గురువారం చర్ల మండలంలో ముందస్తుగా ముంపునకు గురయ్యే దండుపేట, కొత్తపల్లి కాలనీలలో ఆయన పర్యటించి గ్రామాలలోని ప్రజలకు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి వరదలు మూడవ ప్రమాద హెచ్చరిక స్థాయికి వచ్చే అవకాశం ఉన్నందున ముంపు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. దండుపేట, కొత్తపల్లి గ్రామాలు ముంపునకు గురవుతున్నందున ఆ గ్రామాల ప్రజలు రాళ్లగూడెం ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లి తలదాచుకోవాలని అన్నారు. సంబంధిత అధికారులు పునరావాస కేంద్రంలో ఉండే ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించామని అలాగే వైద్యం పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పునరావాస కేంద్రాలలో విద్యుత్ సౌకర్యం మంచినీటి సౌకర్యం తప్పనిసరిగా ఉండే విధంగా చూడాలని, పునరావాస కేంద్రాలకు వచ్చే ప్రజలకు తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయాలని అధికారులను ఆదేశించారు. ముంపు గ్రామాల ప్రజలు అధికారులకు సహకరించి తప్పనిసరిగా పునరావాస కేంద్రాలకు వెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చర్ల ఎంపీడీవో ఈదయ్య ,తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుడిని పరామర్శించిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్ న్యూస్) -**
కొత్తగూడెం మున్సిపాలిటీ 12వ వార్డు ఎస్సిబి నగర్ లో విద్యుత్ ప్రమాదానికి గురై ప్రభుత్వఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కాంట్రాక్ట్ కార్మికుడు దుర్గప్రసాద్‌ను టీపీసీసీ నాగా సీతారాములు పరామర్శించారు. దుర్గాప్రసాద్ కుటుంబానికి మున్సిపల్‌శాఖ అధికారులు, పాలకమండలి తక్షణమే ఆర్థిక సహాయం అందించాలని, ఖర్చుకు వెనుకాడకుండా మంచి వైద్యం అందించి ఆ కుటుంబానికి అండగా నిలవాలని డిమాండ్ చేశారు. మరోసారి మున్సిపాలిటీలో ఇలాంటి ఘటనలు జరగకుండా అధికారులు జాగ్రత్తగా ఉండి కార్మికులకు అవసరమైన అన్ని రక్షణ పరికరాలను అందిచాలని దుర్గాప్రసాద్ త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఆయన వెంట 5 వార్డు కౌన్సిలర్ తలుగు అనీల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఉపాధ్యక్షులు కరీంపాషా, ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయప్రకాష్, బొబ్బల వెంకట్, బొల్లం ఉదయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన బడ్జెట్ తెలంగాణ ప్రజలను నిరాశపరిచింది




**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన బడ్జెట్ తెలంగాణ ప్రజలను నిరాశ పరిచిందని సిపిఎం చర్ల మండల కార్యదర్శి మచ్చ రామారావు అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విభజన హామీల్లో భాగంగా తెలంగాణ ప్రజలు కోరుకుంటున్న కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీల ఏర్పాటుకు నిధులు ఇవ్వకుండా మొండి చేయి చూపారని అన్నారు. కేంద్ర బడ్జెట్లో కీలకమైన అంశాలను కూడా పక్కన పెట్టారని, ఉపాధి కల్పన, ఎరువులపై సబ్సిడీ లపై భారీగా కోతలు విధించారని మండిపడ్డారు. కేంద్రం ప్రకటించిన బడ్జెట్లో రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా రాష్ట్రానికి చెందిన బిజెపి మంత్రులు నోరు మెదపకపోవడం సిగ్గుచేటన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ కార్పొరేట్ కంపెనీలకు నిధులు చేకూర్చడానికే తప్ప పేద, మధ్యతరగతి ప్రజలకు ఏమాత్రం ఉపయోగకరంగా లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంపై చిన్న చూపు సరికాదని అన్నారు. ఈ సమావేశంలో మండల నాయకులు కారం నరేష్ పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాదులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలి

## -ప్రభుత్వ వైద్యులు డా.సంఘమిత్ర,రేవంత్

**ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్) -**

సీజనల్ వ్యాదులు ప్రభలు తున్న నేపద్యంలో మండలపరిదిలోని ప్రాదమిక వైద్యశాల వైద్యులు డా.సంఘమిత్ర,డా.రేవంత్ ఆద్వర్యంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య పరిక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసి తమ వృత్తి దర్మాన్ని నిర్వర్తిస్తున్నారు. ఈమేరకు మండల పరిధిలోని మర్కోడు పంచాయతీ ఎస్.సి కాలనీలో గురువారం ప్రభుత్వ వైద్యశాలవైద్యులు ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి, పరిక్షలు చేసి మందులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వైద్యులు సంఘమిత్ర ,రేవంత్ లు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోకపోవడం వల్లనే అనారోగ్యాలకు గురౌతున్నారని అన్నారు. వర్షాకాలంలో దోమ కాటుకు గురై, డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ జ్వరాలు విజృంభిస్తున్నాయన్నారు, దోమ కాటు ద్వారానే విశ జ్వరాలు,ప్రభలు తున్న నేపద్యంలో ప్రతి ఒక్కరు దోమల నివారణకు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిలువలు లేకుండా చూసుకోవాలన్నారు. ప్రభుత్వ వైద్య ఆరోగ్య ఆదేశాను సారం మండల పరిదిలోగల అన్ని గ్రామాల్లో దోమల మందు పిచికారి చేయటం జరుగుతుందన్నారు. ఏ అనారోగ్య సమస్య తలెత్తినా ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి వైద్యం చేయించు కోవాలన్నారు.ఈ





కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య సిబ్బంది రమాదేవి,శ్రీధర్ బాబు, నరేష్, ఆశావర్కర్ లు తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే పారిశుధ్య పనులు చేపట్టాలి

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-**

చర్ల మండల పరిధిలోని అన్ని గ్రామాలలో తక్షణమే పారిశుధ్య పనులు చేపట్టాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ చర్ల మండల కార్యదర్శి కొండ కౌశిక్ డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రతి గ్రామంలో రహదారుల పక్కన, నివాస గృహాల ఆవరణలలో నీరు నిలిచి దోమలు వృద్ధి చెందాయని తక్షణమే పారిశుధ్య పనులు చేపట్టకపోతే దోమలు మరింతగా అభివృద్ధి చెంది ప్రజలు విషజ్వరాల బారిన పడే అవకాశం ఉన్నదని అన్నారు. ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని కోరారు. మండల కేంద్రంలో డ్రైనేజీలను మండల కేంద్రంలో డ్రైనేజీలను ఇష్టారీతిన మూసి వేయడం వల్ల వర్షపు నీరు బురద నీటితో కలిసి రోడ్లపై నివాస గృహాల ముందు ప్రవహిస్తుందన్నారు. ఈ కారణం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మండల కేంద్రంలో పలు ప్రాంతాలలో పందులు స్వైర విహారం చేస్తున్నాయని, వీటివల్ల రోగాలు ప్రబలే అవకాశం ఉన్నందున పందుల యజమానులతో




మాట్లాడి పందులను గ్రామాలకు దూరంగా పంపాలని కోరారు. పారిశుధ్య పనులలో నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించకుండా ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తక్షణమే పారిశుధ్య పనులు చేపట్టడంతో పాటు గ్రామాలలో ఫాగింగ్ కూడా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు చెన్నం మోహన్, లక్ష్మి, మహమూదా, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీఓగా ఖాజా మొయినుద్దీన్ ఖాన్ బాధ్యతలు స్వీకరణ

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)**



చంద్రుగొండ మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) గా పఠాన్ కాయ మోహినిద్దీన్ ఖాన్ బాధ్యతలు స్వీకరించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బి అశోక్ ఎంపీఓ ఖాన్ కు నియామక పత్రాన్ని అందజేశారు. సాధారణ బదిలీల్లో భాగంగా సుజాతనగర్ మండలంలో ఎంపీఓ గా విధులు నిర్వహిస్తూ బదిలీపై చంద్రుగొండ వచ్చారు.

## ఘనంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పుట్టినరోజు వేడుక

**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) -**



వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పుట్టినరోజు ను మండల పరిధి లోని పాపకొల్లు గ్రామంలో ఆనందోత్సాహల నడుమ ఘనంగా జరుపుకున్నారు. శ్రీ ఉమాలింగేశ్వర స్వామి దేవస్థానం ఆవరణంలో మొక్కలను నాటి,చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కేకును కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రోకటి సురేష్, రామిశెట్టి రాంబాబు కట్ చేసి ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ వేడుకలో సొసైటీ డైరెక్టర్ పాపిన్ని వెంకయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనార్టీ మాజీ మండల అధ్యక్షులు షేక్ సుభాని,తాళ్లూరి అచ్చయ,తాళ్లూరి వీరయ్య ,బాదావత్ సామ్య,బాదావత్ లక్ష్మణ్,లేగల నరసింహారావు, నిమ్మటూరి వెంకయ్య, ధరావత్ రవీంద్రబాబు, ధరావత్ నరసింహారావు, చౌడం శ్రీను, ఊడల శేషగిరి, పులిబండ్ల లక్ష్మీనారాయణ, పాపిన్ని రమేష్, మాజీ ఉప సర్పంచ్ కంబాలపల్లి మహేష్, వట్టం ప్రసాద్, బట్టు నరసింహారావు, బలుగురి నరసింహారావు, ఎట్టి శివకుమార్, బట్టు అశోక్, జబ్బా రామధనం, బొర్రా రామస్వామి,షేక్ హుషెన్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పాపిన్ని మధుకిరణ్, లావుడియా మహేందర్, రామిశెట్టి నరేందర్, రావుట్ల నరేష్ చారి, రాయి సాయి, గుమ్మడి హరి, పొగుల నరేష్ తాళ్లూరి శ్రీను, రాయి నాగరాజు, తోట బాబు, జేఎస్ఆర్ యూత్ నాయకులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికుల మధ్య జన్మదిన జరుపుకున్న ఎస్సై స్వప్న

### - ఎస్సైకు పలువురు నేతలు శుభాకాంక్షలు

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) -**



చంద్రుగొండ ఎస్సై గంజి స్వప్న పుట్టినరోజు వేడుకలు సాదాసీదాగా ఆటో కార్మికుల నడుమ జరుపుకున్నారు. గురువారం ఎస్సై స్వప్న జన్మదినాన్ని పునస్కరించుకొని చంద్రుగొండ నుంచి కొత్తగూడెం, తుంగారం, వెళ్లే ఆటో యూనియన్ నాయకులు, ఓనర్ కం డ్రైవర్లు, పోలీస్ స్టేషన్ లో ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సై పుట్టినరోజును పునస్కరించుకొని ఆటో కార్మికుల నడుమ ఆమె కేక్ కట్ చేసి వేడుకలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తన జన్మదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆటో కార్మికులు రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. తమను నమ్ముకున్న కుటుంబాలు మీకోసం ఎదురు చూస్తుంటారని వారిని దృష్టిలో పెట్టుకొని ఆటోలు తోలాలన్నారు. ముఖ్యంగా ప్రతి ఆటో డ్రైవరు తమ వద్ద సి బుక్, డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూరెన్స్, పొల్యూషన్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. ప్రయాణికుల పట్ల స్నేహపూర్వకంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్స్ ఆదినారాయణ, రవి, కానిస్టేబుల్స్ అశోక్, రాంబాబు, రైటర్ కోటి, ఆటో యూనియన్ కార్మికులు షారీజ్, యాకూబ్, నాగేశ్వరరావు ఉమా, పాషా, రాధాకృష్ణ, ముంతాజు, నాగరాజు, సుధాకర్, యాకోబ్, రఫీ, ఆసిఫ్, నాగుల్ మీరా, పాల్గొన్నారు.

## బడ్జెట్ లో మైనార్టీలకు పెద్దపీట వేసిన ప్రభుత్వం

### - మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ అన్వర్



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో 3003 కోట్లు మైనారిటీల సంక్షేమానికి ప్రకటించడం పట్ల మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ అన్వర్ హర్షం వ్యక్తంచేశారు. గురువారం అసెంబ్లీలో మైనార్టీల సంక్షేమానికి భారీగా నిధులు కేటాయించడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా మైనార్టీ సోదరులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చెప్పిన విధంగా మైనార్టీలకు బడ్జెట్ లో పెద్దపీట వేసినందుకు మైనార్టీలు రాష్ట్ర ప్రభుత్వానికి ఎప్పుడు రుణపడి ఉంటామన్నారు. కేటాయించిన బడ్జెట్ ను ప్రతి పేదవాడికి చేరేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా అశ్వరావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ రఘురాం రెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## దుర్గ ప్రసాద్కు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### -మిట్టపల్లి రాజేందర్, షేక్ యాకుబ్ షావలి

**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-**



కొత్తగూడెం మున్సిపాలిటీ కాంట్రాక్టు కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న దుర్గ ప్రసాద్ బుధవారం 12వ వార్డు ఎస్సిబి నగర్ లో విద్యుత్ ప్రమాదానికి గురై కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కాంట్రాక్ట్ కార్మికుడు దుర్గప్రసాద్ పరిస్థితి విషమంగా ఉందని వెంటనే ప్రైవేటు వైద్యానికి తరలించాలని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్, (ఇఫ్టు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మిట్టపల్లి రాజేందర్, షేక్ యాకుబ్ షావలి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులకు సేఫ్టీ మెజర్మెంట్స్ ఇవ్వడం లేదన్నారు. అధికారులకు పనే తప్ప వారి భద్రత గురించి ఆలోచించే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత సీరియస్ గా విద్యుత్ షాక్కు గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్న కార్మికుడికి గవర్నమెంట్ హాస్పటల్లో చికిత్స చేయడం బాధాకరం అన్నారు. మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించాలని వారు డిమాండ్ చేశారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ప్రమాద భీమా యాజమాన్యం ప్రకటించడం హర్షనీయం

## -ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-**

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ప్రమాద భీమా యాజమాన్యం ప్రకటించడం హర్షనీయమని ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య అన్నారు. గురువారం కొత్తగూడెం ఏరియా రామవరం బిల్డింగ్ ఆఫీస్ లో జరిగిన సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని జమ్మలయ్య మాట్లాడారు. సింగరేణిలో పనిచేస్తున్న సుమారు 25 వేల మంది కాంట్రా క్ట్ కార్మికుల కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు రూ 30 లక్షల ప్రమాద భీమా సదుపాయాన్ని వర్తింప చేస్తున్నామని, హెచ్డిఎఫ్సి శాలరీ అకౌంట్ కలిగిన ప్రతి కాంట్రాక్ట్ ఉద్యోగికి అమలు అవుతుందని సింగరేణి సిఎండి బలరాం నాయక్ ప్రకటించారని తెలిపారు. ఈ విషయంపై కాంట్రాక్ట్ కార్మికుల పక్షాన ఏఐటియుసి హర్షిస్తుందన్నారు. సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులకు అంగవైకల్యం జరిగిన సంఘట నలో జరిగే సంఘటనలో ప్రమాద బీమా రూ 5 లక్షలు వర్తింప చేయాలన్నారు. సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులు వీధి నిర్వహణలో ఉంటేనే ప్రమాద భీమా సౌకర్యం వర్తిస్తుందని అని అనడం సరికాదని తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులు విధులు నిర్వహించేటప్పుడు



విధులు నిర్వహించి మళ్లీ మరల విధులు ముగించుకొని వెళ్లేటప్పుడు ప్రమాదము జరిగితే ప్రమాద భీమా సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. జీవో నెంబర్ 22 ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం ప్రతి కార్మికుడికి రూ 26 వేలలు వేతనం ఇవ్వాలన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వైద్య సౌకర్యం కుటుంబ సభ్యులందరికీ వర్తింపచేయాలని సింగరేణి యాజమాన్యానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సెంట్రల్ ఆర్గనైజేషన్ కార్యదర్శి గనినీళ్ల వీరస్వామి, కొత్తగూడెం ఏరియా కార్యదర్శి పిట్టల రామచందర్, ఏ ఐ టి సి జిల్లా సమితి సభ్యులు భూక్య శ్రీనివాస్, కాంట్రాక్ట్ కార్మికుల సంఘ నాయకులు అంబాల శివ, పోలు కుమారి, శీను, సునీత, ఈశ్వరరావు, నాగరాజు, బానేష్, పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో వృక్షా రోపన్ అభియాన్ 2024




**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-**

కొత్తగూడెం ఏరియాలోని జీకేఓసి నందుగల 900 ఆర్ ఎల్ వెస్ట్ సైడ్ డంప్ ఏరియా లో కేంద్ర ప్రభుత్వం (మినిస్ట్రీ ఆఫ్ కోల్), రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం దిశ నిర్దేశాలతో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు అధ్యక్షతలో వృక్షా రోపన్ అభియాన్ 2024 కార్యక్రమమును సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియా వారు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్)(పా) ఎన్.వి.కే శ్రీనివాస్, డైరెక్టర్ (ప్రాజెక్ట్ , ప్లానింగ్) జి. వెంకటేశ్వర రెడ్డి విశిష్ట అతిథులుగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొగ్గు వెలికితీత పర్యావరణమునకు విరుద్ధమైనందున దాని వలన జరుగు వాతావరణ మార్పులను అరికట్టుటకు, వాతావరణ సమతుల్యంలో భాగంగా సింగరేణి సంస్థ ప్రతి ఏటా వర్షాకాల సమయంలో మొక్కలు నాటు కార్యక్రమమును చేపడుతుందని అందులో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల సారం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. సింగరేణి సంస్థ మొక్కలు నాటుట, వాటి యొక్క పరిరక్షణ విషయాలములలో ముందుంటుందని ఇలా మొక్కలు నాటడం వలన మన సింగరేణి సంస్థ కార్బన్ న్యూటన్ కంపెనీగా పేరు



పొందిందన్నారు. సంస్థ చైర్మన్ దాదాపుగా 16000 కు పైగా చెట్లను నాటి ట్రీమెన్ అవార్డును అందుకున్నారు వారిని స్ఫూర్తిగా తీసుకొని ఉద్యోగస్తులందరూ వారి బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ వీలైనన్ని ఎక్కువ చెట్లను నాటి, వాటిని సంరక్షించి సంస్థ పేరు పొందేలా, పర్యావరణం ను సమతుల్యపరిచేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమములో డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ జి. కిష్టా గౌడ్, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ యు. కోటేశ్వరరావు, జిఎం(ఎన్విరాన్మెంట్) జి.వి.ఎన్. గణపతి, ఏజీఎం (ఫారెస్ట్) వివేక్ బాబు, ఎస్ ఓ టి జిఎం జి.వి.కోటిరెడ్డి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బి.ఉమ, అధికారులు కే హనా సుమలత, బి.శివకేశవరావు, ఎం. శ్రీ రమేష్, తోట సత్యనారాయణ, ఏం వెంకటేశ్వరరావు, హరి నారాయణ, కే.శేషా శ్రీ, వి.శ్రీనివాసరావు, యూనియన్ ప్రతినిధులు ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఏ ఐ టి యు సి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జే.గట్టయ్య, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ఎ. ఉపేందర్ బాబు,ఇతర అధికారులు ఉద్యోగులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సహచర అధ్యాపకునికి ఆర్థిక చేయూత

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

సహచర అధ్యాపకునికి ఆర్థిక సహాయం అందించి గొప్ప మనసును చాటుకున్నారు.తెలంగాణా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల సత్తుపల్లి లో గెస్ట్ ఫాకల్టీ గా పనిచేస్తున్న జి. మోహన్ భార్య గత రెండు సంవత్సరాలగా కాన్సర్ తో భాధపడుతున్నారు. క్యాన్సర్ చికిత్స ఎంతో ఖర్చుతో కూడుకున్నది కాబట్టి ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న సహచర అధ్యాపకులు మోహన్ రావు పరిస్థితి తెలిసినవారిగా ప్రిన్సిపాల్ దేవా జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ స్టాఫ్ సహాయం తో మోహన్ రావు భార్య వైద్య ఖర్చుల నిమిత్తం రూ.50 వేలు నగదు సహాయం అందించారు.



ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మోహన్ రావు, వైస్ వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాలు వారు ధన్యవాదములు తెలియచేసారు.

# చంద్ర రామయ్య జ్ఞాపకార్ధం మెగా హెల్త్ క్యాంప్

## -ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్న చంద్ర నరేంద్ర కుమార్

**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్ ) -**

చంద్ర రామయ్య 17వ వర్ధంతి సందర్భంగా జూలూరుపాడు పంచాయతీ కార్యాలయం వద్ద మెగా హెల్త్ క్యాంప్ ను నిర్వహిస్తున్నట్టు రామయ్య కుమారుడు చంద్ర నరేంద్ర కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 26 తేది శుక్రవారం ఉదయం 10 గంటలకు జూలూరుపాడు పంచాయతీ కార్యాలయంలో మెగా హెల్త్ క్యాంపు ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ హెల్త్ క్యాంపులో యశోద హాస్పిటల్, మలకపేట వారి సహకారంతో హార్ట్ , ఆర్తో , గైనిక్, జనరల్ మెడిసిన్ విభాగాల డాక్టర్ల చే టూడి ఎకో స్కాన్, ఈసీజీ, బీపీ, షుగర్ టెస్టులు ఉచితంగా చేయబడతాయని పేర్కొన్నారు. స్మార్ట్ మాక్స్ విజన్ ఐ హాస్పిటల్ వారి సహకారంతో కళ్ళకు సంబంధించి ఉచిత పరీక్షలు చేయబడతాయన్నారు. అంకుర హాస్పిటల్స్ ఖమ్మం వారి సహకారంతో చిన్న పిల్లలకు సంబంధించిన పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందిస్తామని తెలిపారు.ఈ ఉచిత క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చంద్ర నరేంద్ర కుమార్ పేర్కొన్నారు.

# తాటిపూడి గ్రామస్తులకు రుణపడి ఉంటా: దొడ్డ ప్రసాద్





**వైరా.సూర్యమేజర్ న్యూస్:ు**

తనకు అత్యంత గౌరవాన్ని ఇచ్చిన తాటివుడి గ్రామస్థులు, తల్లి దండ్రులకు ఎల్లప్పుడు రుణపడి ఉంటానని, తను విద్యార్థుల అభ్యున్నతికి పాటు పడటము తన వృత్తి ధర్మమని అంతకు మించి మరేమి కాదని, రెబ్బవరం ఈ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పదోన్నతి వెళ్ళిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు దొడ్డా వరప్రసాద్ పేర్కొంటూ, గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ రోజు పదోన్నతి పై వెళ్ళిన దొడ్డా వరప్రసాద్ సార్ కు తాటిపుడి ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్థులు అత్యంత ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు వరప్రసాద్ ఈ సందర్భంగా రూ 10,000 విలువ చేసే వస్తువులను తనకు సహ కారం అందించిన గ్రామ పెద్దలు, ఉపాద్యాయులు, విద్యార్థులకు అందించారు. పాఠశాల యందు పని చేయుచున్న పది మంది వంట వారికి స్టీల్ బాటిల్స్, గ్రామస్థులకు కూల్ వాటర్ బాటిల్స్, విద్యార్థిని విద్యార్థులకు స్టీల్ బాక్స్ లు పంపిణి చేసారు.ఫదోన్నతిపై వెళ్ళిన ఎవరికైనా పాఠశాల నుండి, గ్రామస్థుల నుండి సత్కారం పొందటం ఆనవాయితి అని, కాని ఇక్కడ పని చేసిన వరప్రసాద్ సార్ ఇందుకు తద్భిన్నంగా విద్యార్థులకు, గ్రామస్థులకు విలువైన వస్తువులు అందించడం వారి మంచితనానికి నిదర్శనమని గ్రామ ఎంపీటీసీ కాటంరాజు, మాజీ సర్పంచ్, పెద్ద భద్రయ్య, తాతా నిర్మల ఇతర గ్రామస్థులు పేర్కొన్నారు. తమ పాఠశాలలోని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పది వేల రూపాయల బహుమతులు అందించడాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చింతనిప్పు విజయకుమారి అభినందిస్తూ. కృతజ్ఞతలు తెలిపారు.